సంపుటం 11 సంచిక 282 రిజిస్టర్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

18—7—1958 శుక్రవారం హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

రాష్ట్రపతి ప్రసాద్‌కు వీడ్కోలు

సికింద్రాబాదు, జులై 17: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేటి రాత్రి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో భోపాల్‌కు వెళ్లారు. అక్కడనుండి ఆయన ఢిల్లీ వెళ్తారు. రాష్ట్రపతి సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో 27 రోజుల మకాం అనంతరం నేడు వెళ్లారు. రైలు స్టేషన్‌లో ఆయనకు గవర్నర్ సచార్, ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, ఇతరమంత్రులు, ఎంపీలు, ఎం.ఎల్.ఏలు, ఎమ్ ఎల్.సిలు ఇతర ఉన్నత సివిల్ మిలిటరీ అధికారులు ఘనమైన వీడ్కోలు నిచ్చారు. రాష్ట్రంలోని అవకాశాలను సహజ సంపత్తుల్ని వినియోగించుకొని బలపడి అభివృద్ధిపథంలో పనిచేయడానికి రాష్ట్రప్రజలు పూనుకోవాలని ఆశిస్తూ డా॥ ప్రసాద్ రాష్ట్రప్రజలకు వీడ్కోలు సందేశం ఇచ్చారు.

మూడో ప్రణాళికలో శ్రీశైలంజలవిద్యుత్ ప్రాజెక్టు

హైదరాబాదు, జులై 17: శ్రీశైలంవద్ద కృష్ణానదిపై ఒక జలవిద్యుత్ ప్రాజెక్టును గురించి రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ పథకం తయారు చేస్తున్నది. కృష్ణానదీలోయ అభివృద్ధి క్రింద సిద్దేశ్వరంవద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు, శ్రీశైలంవద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు, పులిచింతల ప్రాజెక్టు ఉన్నాయి. ప్రస్తుత ప్రణాళికా కాలంలో సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టు చేపట్టబడుతున్నందున రాష్ట్రప్రభుత్వం శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును మూడో ప్రణాళికలో చేర్చాలని తలపెడుతున్నది.

(ఎ—ఎన్—ఎస్)

లెబనాన్ పరిశీలకుల జట్టునుండి ఇండియా ఉపసంహరణ?

పాకిస్తాన్‌లో సుస్థిర ప్రభుత్వం ఏర్పడితేనే

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి అవకాశం లభిస్తుందని శ్రీ జయప్రకాశ్

స్టాక్‌హోం, జులై 17

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య పరస్పరం సంప్రతింపుల ద్వారా తప్పనిసరిగా కాశ్మీర్ సమస్య పరిష్కారమయ్యే తీరులేదు. కాశ్మీర్ సమస్యపై భారతప్రభుత్వంతో ఏకీభవించనుగాని ప్రస్తుత పరిస్థితులనుబట్టి భారత ప్రభుత్వానికి గాని, శాంతిప్రియుడయిన నెహ్రూకుగాని పాకిస్తాన్‌తో సమాలోచించడం అసాధ్య విషయ మనక తప్పదు అని శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న స్టాక్‌హోంలో విలేఖరుల గోష్ఠియందు ప్రసంగిస్తూ అన్నారు. శ్రీ జె.పి. స్కాండినేవియా పర్యటనకు రావడం ఇదే ప్రథమం.

పాకిస్తాన్‌లో రాజ్యాంగం ఏర్పడినప్పటినుండి ఎన్నికలు లేవు. కాగా సుస్థిర ప్రభుత్వమూ లేదు. మునుపు పాకిస్తాన్ ప్రధానిగా ఉన్న మహ్మదలీతో ప్రధాని నెహ్రూ సంప్రదించి దాదాపు ఒక సమాధానానికి వచ్చారు. కాని మహ్మదలీ సంప్రదింపుల నుండి తిరిగివచ్చిన త్వరాత పదవీచ్యుతుడు అయ్యాడు. పాకిస్తాన్‌లో ఎన్నికలు సక్రమంగాజరిగి సుస్థిరప్రభుత్వము ఏర్పడితే కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందని [illegible] శ్రీ జయప్రకాశ్ జోస్యాయణ అన్నారు.

నెహ్రూ తర్వాత సోషలిస్టు ప్రభుత్వం

"నెహ్రూ తర్వాత?" అనే ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ జయప్రకాశ్ నెహ్రూ బలంగా ఆరోగ్యంగా ఉన్నారనీ యింకా చాలకాలమాయన సేవచేయగలరనీ అలాగే కాంగ్రెసుకూడానని పేర్కొన్నారు. నెహ్రూ తర్వాత కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తారా అన్న ప్రశ్నకాయన కమ్యూనిస్టులకు అవకాశం లేదనీ నెహ్రూ తర్వాత కాంగ్రెసులోని సోషలిస్టువాదులు బయట సోషలిస్టులు కలిసి సోషలిస్టు ఉద్యమం బలిష్ఠ మవుతుందని జవాబిచ్చారు.

సర్వోదయ, గాంధేయ ఉద్యమం కమ్యూనిస్టులకు చుక్కెదురుగా ఉందనీ వినోబాభావే ఆయన అనుయాయులు కమ్యూనిస్టులు చేయదలచిందేచేసి వేస్తున్నారనీ, కాగా కమ్యూనిస్టులు ఆ ఉద్యమాన్ని కాదనలేక పోతున్నారు, బలపరచలేకనూ పోతున్నారనీ శ్రీ జయప్రకాశ్ తెలిపారు. [యు-పి-ఐ-]

12 గురు సభ్యులతో కనీసవేతనాల బోర్డు ఏర్పాటు

మరికొన్ని సలహా సంఘాల నియామకంకూడా

హైద్రాబాద్, జులై 17

కార్మికులనుండి, యజమానులనుండి ప్రాతినిధ్యంతో 12 గురు సభ్యులు గల కనీసవేతన సలహా సంఘాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది కార్మిక ప్రతినిధులుగా తీసుకోబడిన ఆరుగురిలో శ్రీయుతులు జి. సంజీవరెడ్డి, బి. జి ఎం. ఏ. నరసింగరావు, [ఐ. ఎన్. టి. యు. సి], ఎన్. సత్యనారాయణరెడ్డి, జె. సత్యనారాయణ, [ఎ. పి. టి. యు సి], జి. రాజారావు, టి. గోవిందసింగ్ (మజ్‌దూర్ సంఘం) ఉన్నారు.

రాష్ట్ర పారిశ్రామిక న్యాయస్థానానికి ఆసెసర్లనుకూడా ఏర్పాటు చేస్తూ ఎ పి టి. యు. సి. కి చెందిన శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డిని ప్రతిపాదించింది. అందుకు ఎ. పి. టి. యు. సి అంగీకరించింది.

త్వరలోనే శ్రీ జె. సత్యనారాయణ, శ్రీ జి సంజీవరెడ్డి, శ్రీ ఎస్ వి. గిరి సభ్యులుగా ప్రావిడెంటుఫండ్ సలహాసంఘం కూడా ఏర్పాటు చేయబడగలదని తెలుస్తున్నది. 24 గురు సభ్యులతో కార్మిక సలహాసంఘం ఈ వరకే ఏర్పడి ఉంది.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి సలహా సంఘం, గృహనిర్మాణ సలహాసంఘం కూడా నియమింపబడుతాయట.

ఉద్యోగుల భీమాపథకానికి చెందిన కేసుల్ని విచారించేఅధికారం ఇప్పుడు రాష్ట్ర పారిశ్రామిక న్యాయస్థానానికి కల్పించబడింది. (యు-పి-ఐ)

హైద్రాబాద్‌కు కొత్త మేయర్ ఎన్నిక

జూలై 21 వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం

హైద్రాబాద్, జులై 17

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కొత్త మేయర్‌ను ఎన్నుకోడానికి జూలై 21 వ తేదీన సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలుస్తున్నది.

మహానది వరదలు

కటక్, జూలై 17

ఒరిస్సాలోని మహానది వరదలకు పొంగి ప్రవహిస్తున్నది. ఈ ఉదయం నీటి మట్టం 70.80 అడుగులకు పెరిగింది. అనగా యిది ప్రమాదాన్ని సూచించే గుర్తుకు 1.20 అడుగులే తక్కువ.

హీరాకుడ్ డాంనుండి చాల నీటిని విడిచారు. మహానది నీటి మట్టంనేటి రాత్రికి 75 అడుగులకు పెరుగుతుందని అనుకొంటున్నారు. రాయపూర్ మున్నగు చోట్ల నిన్న 14 అంగుళాల వర్షం పడింది.

పంచాయతీలలో స్త్రీలకు ప్రాతినిధ్యం

మరింతగా ఉండాలని భారతీయ గ్రామీణ మహిళా మహాసభ అభ్యర్థన

విజయవాడ, జులై 17

రాష్ట్రపతి సతీమణి శ్రీమతి రాజబన్సీదేవి అధ్యక్షతలోజరిగిన భారతీయ గ్రామీణ మహిళా సంఘ తొలి మహాసభలు జూలై 14 వ తేదీన సమాప్తమైనవి. ప్రపంచ అగ్రరాజ్యాల మధ్య ప్రస్తుతంగల ఉద్రిక్తత అణుఆయుధాల ఉత్పత్తిపట్ల ఆందోళనను వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేయబడింది. ఈవిషయమయి భారత ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తూ అన్ని దేశాలూ "పంచశీల"ను అమలు జరపాలని మహాసభ విజ్ఞప్తి చేసింది.

పంచాయతీలలో మహిళలకు ఎక్కువ ప్రాతినిధ్యం యివ్వాలని ఈ మహాసభ కోరింది.

ఆంధ్ర ప్రదేశ్ అంతటా సంఘం తరఫున ప్రాథమిక గ్రామీణ యూనిట్లను నిర్వహించడానికి మహాసభ డా॥ కె. అచ్చమాంబకు అధికారమిచ్చింది.

భారతదేశంలో వర్షపాతం

న్యూఢిల్లీ, జులై 17

ఈనెల 13వ తేదీన దిబ్రూగర్ "అస్సాం"లో 19.2 సెంటిమీటర్ల చొప్పున మహాబలేశ్వర్, పోర్టుబ్లయర్ ల్లల వద్ద క్రమంగా 14 సెంటిమీటర్లు 9 సెంటిమీటర్ల చొప్పున, రాయపూర్ 'మధ్యప్రదేశ్' వద్ద 12 సెంటిమీటర్ల చొప్పున వర్షం పడిందని కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంస్థ ప్రకటించింది.

బొంబాయి రాష్ట్రములో 8 రాజిల్లాలో యీనెల 10వ తేదీన కుండపోత వర్షం పడింది.

మధ్యప్రాచ్యతీవ్రతపై కేంద్రమంత్రి మండలి చర్చలు

నాసిర్ నుండి నెహ్రూకు సందేశం

న్యూఢిల్లీ, జులై 17

ఇరాక్ పరిస్థితిని గురించి, లెబనాన్‌కు అమెరికా సేనలచేరిక వల్ల ఏర్పడిన తీవ్రతను గురించి పరిశీలించే నిమిత్తం నేటి ఉదయం, సాయంత్రం కూడా కేంద్ర ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాల ఉపసంఘం ప్రధాని నెహ్రూ అధ్యక్షతన సమావేశాలు జరిపింది. జోర్డాన్‌కు బ్రిటిష్ సేనలు చేరడాన్నికూడా సాయంత్ర సమావేశములో చర్చించబడింది.

ఈ చర్చల ధోరణి ఎలా ఉన్నదో అధికారికంగా తెలియరాలేదు. అయినా లెబనాన్‌లో పరిశీలకులజట్టు పనిని గురించి యీ సమావేశంలో చర్చించారనీ ఈ పరిశీలకుల జట్టునుండి ఇండియా ఉపసంహరించుకొనే విషయం ఆలోచించబడిందనీ ఒక ప్రతినిధి చెప్పారు. అవసరాన్నిబట్టి యీచర్చలు పొడిగించబడే సావకాశం ఉంది.

ప్రెసిడెంటు నాసిర్ నుండి భారత ప్రధాని శ్రీ నెహ్రూకు ఒక ప్రత్యేక సందేశం నేడు చేరింది. నాసిర్ ఇండోనీషియా అధ్యక్షుడు సోకర్నోకు, చైనా ప్రధాని చౌ ఎన్‌లైకు కూడా సందేశాలు పంపాడట.

ఇండియా ప్రభుత్వం మాతన ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తిస్తుందా అన్న ప్రశ్నకు ప్రభుత్వ ప్రతినిధి అటువంటి గుర్తింపునకు అవ్యక్త నిరాలేదన్నారు. బాగ్దాద్‌లోని ఇండియా ఛార్జుడి అఫేర్స్ మాత్రం ఇరాక్ పరిస్థితిపై నివేదిక పంపుతూ బాగ్దాద్ ప్రాంత మంతా పూర్తిగా కొత్త ప్రభుత్వ ఆధీనంలో ఉందనీ జిల్లాలలో కూడా పరిస్థితి నూతన ప్రభుత్వాధీనంగానే కనిపిస్తున్నదనీ స్పష్టపరిచినట్లు తెలిసింది.

నేడు సోవియట్ ఛార్జుడి అఫేర్స్ ఐక్య అరబ్ రిపబ్లిక్ రాయబారి ఒమర్ అబూవిచ్‌లు ప్రధానినెహ్రూను కలిశారు. స్వీడిష్ రాయబారిణి అల్వామిర్డల్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. దత్‌ను కలిసింది. నేటి సాయంత్రం అమెరికా రాయబారి ఎర్లుస్ వర్తు బంకర్ కూడా నెహ్రూను కలిసి అమెరికా చర్యను గురించి వివరించాడట.

ప్రపంచాన్ని యుద్ధ ప్రమాదం నుండి తప్పించి మానవజాతిని శాపానుండి తప్పించి ప్రధాని నెహ్రూ భారత ప్రభుత్వమూ సాయశక్తులా ప్రయత్నించాలనిదిగా ఐక్యఅరబ్ రిపబ్లిక్ రాయబారి ఒమర్ అబూవిచ్ నేడు ప్రధానినెహ్రూను కలిసినప్పుడు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించబడింది. [యు-పి-ఐ-]

పూనా మేయర్‌కు జైలు శిక్ష!

పూనా, జులై 17

ఈ సంవత్సరం మే 19 వ తేదీన 144వ సెక్షన్‌ను ధిక్కరించినందుకు పూనా మేయర్ శ్రీ బి.ఎల్. షిరోల్‌కు పూనా మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. ఎన్. భద్రే ఒక రోజు జైలు శిక్ష విధించారు.

మేయర్‌తో బాటు మరో ఆర్గురు సంయుక్త మహారాష్ట్ర సమితి వారికికూడ అదే విధమైన శిక్ష విధించబడింది.

టర్కీకి అమెరికన్ దళాలరాక

లెబనాన్ కొరకై నాటోస్థావరం వినియోగం: జోర్డాన్‌కు కూడా అమెరికా సేనలు వెళ్లేసూచన

వాషింగ్‌టన్, జులై 17

టర్కీలోని ప్రధాన నాటోస్థావర ప్రాంతమయిన ఇన్‌కర్లిక్ విమానాశ్రయానికి నేడు 1600 మంది అమెరికన్ సైనికులు 150 విమానాలలో చేరవేయబడినారని ఇస్తాన్‌బుల్‌నుండి ప్రకటించబడింది. ఈసైనికులతోపాటు కొన్ని టాంకులు కూడా చేరవేయబడినాయట. ఇన్‌కర్లిక్ స్థావరం అదనాన్‌కు 14 కిలోమీటర్లు దూరంనుండి ఆర్మనినుండివంపబడిన విమానదళం ఒకటి టర్కీచేరినట్లు వాషింగ్‌టన్‌లో ప్రకటింపబడింది. టర్కీకిచేరిన దళాలు కూడా అడ్మిరల్ హోల్‌లోనే అధీనంలో ఉంచబడినాయి. హోల్‌లోనే మధ్యప్రాచ్యములోని అమెరికన్‌దళాల అధిపతియే కావున ఆతనిఅధికారపరిధిలో టర్కీలేదు కావున యీదళాలు అదనాన్ మీదుగా లెబనాన్‌కు పంపబడ్డేశించి ఉంటాయని అనుకుంటున్నారు.

జోర్డాన్‌కు బ్రిటన్‌నుండేకాకఅమెరికానుండి కూడా సైనిక సహాయము అందగలదని బ్రిటన్‌లోని జోర్డాన్ రాయబారి ఈరాత్రి ప్రకటించాడు. ఇరాకులో జరిగినట్లు జోర్డాన్‌లోజరుగకుండా రక్షణ చర్యలు తీసుకునేందుకు బ్రిటన్ నేడు జోర్డాన్‌కు సేనలను పంపడాన్ని అమెరికా పూర్తిగా బలపరుస్తూ ప్రకటించింది. జోర్డాన్‌లోని బ్రిటిష్ వారిని జాగ్రత్తగాఉండి బయటతిరుగవద్దని ఆదేశించినట్లుకూడ తెలిసింది. జోర్డానుకు బ్రిటనుదళాల్ని పంపడాన్ని కార్మిక ప్రతిపక్షం అంగీకరించలేదు. ఈఉదయం ప్రతిపక్షనాయకుడు హ్యూగెయిటస్కెల్ ప్రధాని మాక్మిలన్‌ను కలిసి మాట్లాడుకూడా. ఏమిమాట్లాడినదీ ఆతడు వెల్లడించలేదు.

జోర్డానుకు బ్రిటిష్ సేనల్తిరలించడంపై మాస్కో రేడియో వ్యాఖ్యానిస్తూ సమీప మధ్యప్రాచ్యంలో అన్ని దేశాలనూ సామ్రాజ్యవాద దేశాలు కబళించజూడడం స్పష్టమవుతున్నదని పేర్కొన్నది.

మధ్య వర్తిత్వానికి అడినోవర్ సంసిద్ధత

బాన్, జులై 17

మధ్యప్రాచ్య పరిస్థితిపై ఉభయ పక్షాలలో ఎవరుకోరినాసరే మధ్యవర్తిత్వం నిర్వహించడానికి పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ కోనార్డు అడినోవర్ సంసిద్ధంగా ఉన్నట్లు డి.పి.ఏ. వార్తాసంస్థ తెలిపింది.

సూయజ్ సమస్య సమయంలో ఎలాంటి విధానాన్ని అవలంబించిందో అదే విధానాన్ని మధ్యప్రాచ్య వ్యవహారాలలో కూడా అనుసరించి ఒక పక్షాన చేరకుండానే పశ్చిమ జర్మనీ వ్యవహరించ దలుస్తున్నదట. పరిస్థితి మరింతగా తెయిదాటిపోకుండా జాగ్రత్తపడి యీసమస్య ఐక్యరాజ్యసమితి అజ్మాయిషీలోనే పరిష్కారమార్గం పట్టాలని పశ్చిమ జర్మనీ భావిస్తున్నది.

బీరుట్‌లో అమెరికన్ సైనికుల హతం?

మాస్కో, జులై 17: బీరుట్‌లో నిన్న విప్లవకారులకు క్రొత్తగా దిగిన అమెరికన్ సేనలకు మధ్యపోరాటం జరిగి అనేకమంది అమెరికన్ సైనికులు నిహతులయ్యారని డెమాస్కస్ రేడియో వార్తగా మాస్కో రేడియో అరబ్‌భాషా ప్రసారంలో పేర్కొంది.

మొదట అమెరికన్ సేనలు విప్లవకారులపై కాల్పులుజరిపాయనీ, లెబనాన్ సేనలు ప్రజల తరఫు వహించి అమెరికన్ సేనలపై తిరుగబడే పరిస్థితి చూసి ఉపసంహరించుకోడం జరిగిందనీ మాస్కో రేడియో అన్నది అమెరికన్ బ్యాంకు, లెబనాన్ పార్లమెంట్లవద్ద యీ పోరాటాలు సంభవించాయట.

సహకరణం లోపిస్తున్నది

ప్యారిస్, జులై 17: మధ్యప్రాచ్య వ్యవహారాల్లో పాశ్చాత్య రాజ్యాలు పరస్పర సహకరణంతో వ్యవహరించడంలేదనీ యిది ప్రమాదకారి కాగలదనీ ఫ్రాన్స్ విదేశాంగమంత్రి ఎం.సి. డి. మర్విల్ తన గౌరవార్థం అమెరికన్ క్లబ్‌లో జరిగిన విందులో మాట్లాడుతూ అన్నాడు. అమెరికా ఫ్రాన్సుల మధ్య సన్నిహిత అవగాహన విధానం తప్పనిసరి అని ఆతడు పేర్కొన్నాడు.

ఇజ్రాయిల్ మంత్రివర్గంలో మధ్యప్రాచ్య వ్యవహారం మీద అభిప్రాయ భేదాలేర్పడ్డాయని టెలివివ్ వార్త తెలుపుతున్నది. మంత్రివర్గములోని వామపక్ష సభ్యులు పాశ్చాత్య రాజ్యాలపట్ల ఏమాత్రం మద్దతు చూపరాదని భావిస్తున్నారు.

మధ్యప్రాచ్య వ్యవహారాన్ని విచారించేందుకు ప్రత్యేక ప్రతినిధిగా ఐక్యపంపిన వ్యక్తి రాబర్టుమర్ఫీ ఈవేళ బీరుట్‌చేరి లెబనాన్‌లోనిసమితిపరిశీలకుల్ని అధికారుల్ని లెబనాన్ అధ్యక్షుడు చామోన్‌ను కలిశాడని వీరుటువార్త.

ఐక్యఅరబ్ రిపబ్లిక్‌పై భద్రతాసమితికి జోర్డాను ఫిర్యాదు

న్యూయార్కు, జూలై 17

తన ఆంతరంగిక వ్యవహారాలలో ఐక్యఅరబ్ రిపబ్లిక్ జోక్యం కలిగించు కుంటున్నదని ఆరోపిస్తూ జోర్డాన్ ప్రభుత్వం ఈవేళ భద్రతాసమితికిఫిర్యాదు చేసింది.

స్టీమరు ముగ్గురి మృతి

కలకత్తా, జులై 17

హౌరా, మిడ్నపూర్ జిల్లాలమధ్య గల రూపనారాయణ నదిలో ఈవేళ సాయంత్రం "పార్థసారథి" అనుస్టీమర్ మునిగి పోయినందున కనీసం వంద మంది చనిపోయారని తెలుస్తున్నది. 200 మందితో యీస్టీమరు కోయల్ ఘాట్, జాక్షిలమధ్య ప్రయాణము చేస్తుండగా నదీ మధ్యంలో ఈ ప్రమాదము సంభవించింది. 100 మంది ఒడ్డుకు చేరగలిగారు.



జోర్డాన్‌కు బ్రిటిష్ సైనికుల చేరిక

రాజు హుస్సేన్ ఆహ్వానంపై

అమ్మన్, జూలై 17

బ్రిటిష్ సైనికులతొలిజట్టు నేటిఉదయంజోర్డాన్‌లో దిగింది. జోర్డాన్ ప్రభుత్వ ఆహ్వానంపై వీరు యిక్కడికి చేరినట్లు చెప్పబడుతున్నది.

జోర్డాన్ పార్లమెంటు ఉభయ సభలూ సైనికుల్ని పంపుమని బ్రిటన్‌ను కోరిన రాజు అభ్యర్థనను ఆమోదించిన 12 గంటలకు ఆ బ్రిటిష్ సైన్యాలు అమ్మన్ విమానాశ్రయంలో దిగినవి.

ఐక్యరాజ్య సమితి చార్టర్ లోని 51వ ఆర్టికిల్ క్రింద ఈ విజ్ఞప్తి చేయబడిందట.

స్నేహ రాజ్యాలనుండి జోర్డాన్ రాజు హుసేన్ సైనిక సహాయాన్ని కోరిన తరువాత ఈ సైన్యాలు దిగినవి.

బ్రిటిష్ నిర్ణయం

లండన్, జూలై 17

జోర్డాన్‌కు సైనికుల్ని పంపాలని గతరాత్రి మంత్రివర్గ ప్రత్యేక సమావేశానంతరం బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించినది. ఈ సమావేశం అకస్మాత్తుగా పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేయబడింది.

జోర్డాన్‌కు సహాయంచేసే విషయమై మంత్రి వర్గంలో విశేషాలున్నవట జోర్డాన్ రాజు సహాయం అడిగినట్లు బి.బి.సి. కూడ ప్రకటించినది.

ఎక్కడికో తెలియనిచోటకు దళాలు

నికోసియా, జూలై 17: బ్రిటిష్ పారా ట్రూప్‌లు ఎక్కడికో తెలియని చోటకు రాయల్ ఎయిర్ ఫోర్సు విమానాలలో నికోసియా నుండి బయలుదేరినవి.

సభలనిర్వహణ హక్కును సాధించడమే ఆనాటి కృషి

తెలంగాణ జాగృతికి ముందునాటి మాటను ప్రస్తావిస్తూ శ్రీ మాడపాటి అభిభాషణ

(మా వి)

హైద్రాబాద్, జులై 17

ఈనాటికన్న కీర్తిప్రతిష్ఠలార్జించుకోడానికి అవకాశాలు ఎంతో తక్కువగా ఉన్నరోజులలో తెలంగాణాలో ప్రభుత్వ నిబంధనలన్నింటినీ తప్పించుకుంటూ బహిరంగసభలు నిర్వహించడమే ఒక ఘనకార్యంగా జరిగిన నాటి చరిత్రను నేడు రాష్ట్రవిధాన పరిషద్గ్రంథులు ఆంధ్రపితామహ శ్రీమాడపాటి హనుమంతరావు వివరించారు. ఆ రోజులలో రాజకీయసభలకు అనుమతి లభించేది కాదు. రాజకీయ పరిణామాలకు దారితీసే అనుమానమున్న సభలకూ అనుమతి ఉండేదికాదు. అధికారులు ప్రతి సభను అనుమానదృష్టితోనేచూసి అనుమతి నిరాకరించేవారు. రాజకీయమేమిటో రాజకీయేతరమేమిటో ప్రభుత్వాన్ని నిర్వచించవలసిందిగా కోరాము కూడా. అటువంటి పరిస్థితి సడలి సభలు జరుపుకొనే అవకాశాలను ఇక్కడ సాధించాం. తెలంగాణాలో రాజకీయ చైతన్యానికి యిదేనాంది. ఇంతవరకే ఇక్కడ నాబోటివారు కృషిచేశారు. కీర్తిమాత్రం అప్రయత్నంగా లభించింది. ఈనాటి పరిస్థితులతో పోల్చిచూస్తే నాడు మేము జరిపిన కృషి చాల కొద్దిపాటిది అని శ్రీ మాడపాటి హనుమంతరావు అన్నారు.

నవ్యసాహితీసమితి వేమనాంధ్ర భాషానిలయాల సంయుక్తాధ్వర్యాన వేమనాంధ్ర భాషానిలయంలో నేడు శ్రీయుతులు మాడపాటి, కాళోజీ, ఎం. ఆనందం, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి విధాన పరిషత్తుకు ఎన్నికైనందుకు వారు సారస్వత కళాకారంగాలలో జరిపిన కృషిని ప్రశంసిస్తూ అభినందనసభ జరిగింది. శ్రీబోయిభీమన్న సభకు అధ్యక్షత వహించారు. కవులు అందుకోలేని స్థానాన్ని సాధించుకొని ప్రజాజీవనంతో సన్నిహిత సంబంధం ద్వారా సర్వజనోద్ధరణకు సాహిత్యాన్ని వినియోగించుతూ కృషిచేయగల యీ నలుగురు ఎగువసభకు ఎన్నికైనందుకు హర్షాన్ని వెల్లడిస్తూ శ్రీ భీమన్న ఋషివంటి శ్రీ మాడపాటి తెలంగాణకు బాపూజీవంటి వారని ఉగ్గడించారు.

ఆచార్య శ్రీ కురుగంటి సీతారామయ్య, శ్రీ అక్కిరాజు జానకి రామారావు, శ్రీ కొమ్మవరపుసుబ్బారావుగారలు సమ్మాన్యులను గురించి ప్రసంగించారు- ప్రజాసంస్థల్ని నిర్వహించడంలో పాలాలు నేర్చిన వారు శ్రీ మాడపాటి అనీ విప్లవకవిగా ప్రజాకవిగా పేర్కొన్నికన్నవారు శ్రీ కాళోజీ అనీ శ్రీ జానకిరామారావు ప్రస్తావించారు. హైద్రాబాదులో ఆంధ్రులకు స్థానం గౌరవం కల్పించి గ్రంథాలయోద్యమం ఆంధ్ర మహాసభల ద్వారా సైతన్యాన్ని రెక్కొల్పి తెలంగాణా వైతాళికులుగా మన్ననపొందిన శ్రీ మాడపాటివారి కృషిని శ్రీ కొమ్మవరపు సుబ్బారావు వివరించారు. సాహిత్యరంగంలో శ్రీమతి సరస్వతీదేవి, నాటక కళోద్ధరణ కృషిలో శ్రీ మామిడిపూడి ఆనందం చేస్తున్న సేవను ప్రశంసించారు.

సమ్మాన్యులు ఉచితరీతిని కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ మురయా, శ్రీ జూలూరి హనుమంతరావు కావ్యగానం చేశారు.

భూమి పరిమితి

పెంచరాదని తెలంగాణ ప్రాంతీయ కమిటీ కోరితే తనకు అభ్యంతర ముండదని ముఖ్యమంత్రి

హైద్రాబాదు, జులై 17

భూ సంస్కరణల బిల్లులో ఉద్దేశించబడిన రు. 5,400 ఆదాయం వచ్చే భూమిగాక ప్రస్తుత రు.3,600ఆదాయంవచ్చే భూమియే పరిమితిగా ఉండాలని తెలంగాణ ప్రాంతీయ కమిటీ వెలిబుచ్చితే తనకు అభ్యంతరం ఉండదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

ఈబిల్లు ప్రాంతీయ కమిటీ అధికారానికి లోబడిన అంశమో కాదో తనకు తెలియదనీ అయినా అవసరమైతే ఆది తెలంగాణ ప్రాంతీయ కమిటీకి నివేదించ బడుతుందని ముఖ్యమంత్రి అన్నారు

రు. 5,400ఆదాయం వచ్చేభూమిని గరిష్ఠ పరిమితిగా నిర్ణయించడంలో ప్రభుత్వం పాలక పక్షంలోని విభిన్న అభిప్రాయాల సమన్వయాన్ని సాధించినదని ముఖ్యమంత్రి అన్నారు

రెవిన్యూమంత్రి నిన్న ప్రకటించిన భూసంస్కరణ ప్రతిపాదనలు శాసన సభ్యులలో మెజార్టీ అభిమతాన్ని పొందగలవని ఆయనన్నారు. రాష్ట్రమంతటా ఒకే విధమైన పరిమితి ఉండాలని తాను వ్యక్తిగతంగా వాంఛిస్తున్నానని ఆయనన్నారు.

సమాచారశాఖ పునర్నిర్మాణ సలహా సంఘం

హైద్రాబాదు, జులై 17

ఆంధ్రప్రదేశ్ సమాచార పౌరసంబంధాలశాఖను పునర్నిర్మిస్తూ సువ్యవస్థితంచేసి దానినుండి సంపూర్ణ ప్రయోజనాల్ని సాధించగలిగేందుకు వీలైన సలహాలను అందజేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నల్గురు సభ్యులుగల సంఘాన్ని ఏర్పాటుచేసింది. ఈసంఘంమూడు నెలలలో తన నివేదికను ప్రభుత్వానికి అందజేయగలదు.

సమాచారశాఖ పునర్నిర్మాణ సలహాసంఘంలో స్థానిక దినపత్రికల సంపాదకులు ఇరువురు, మధ్యాహ్న దినపత్రిక సంపాదకుడు ఒకరు, సమాచారశాఖలో అసిస్టెంట్ డైరెక్టరు హోదాలోగల అధికారి ఒకరుఉన్నట్లు తెలుస్తున్నది. (మా.వి)

విద్యాసాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

శ్రీ ఎస్.బి.పి. పట్టాభి రామారావుగారు జులై 25 వ తేదీరాత్రి తెలుదేరి గుడివాడ, దోణాచలం, కర్నూలు, గుంటూరు, మూల్పూరు, విజయవాడ, వాల్తేరు ప్రాంతాల పర్యటనకు వెళ్తారు. తిరిగి వారు జులై 31వ తేదీ ఉదయం హైదరాబాద్ చేర్తారు.

లెబనాన్‌లోని సమితి పర్యవేక్షకులు

ప్రస్తుతానికి విరమించుకోవాలని భద్రతామండలిలో స్వీడెన్ ప్రతిపాదన

న్యూయార్క్, జులై 17

ప్రస్తుత క్లిష్టపరిస్థితుల దృష్ట్యా లెబనాన్ నుండి సమితి పరిశీలక బృందాన్ని ఎత్తివేయాలని నిన్న భద్రతామండలి సమావేశంలో స్వీడెన్ ఒక ప్రతిపాదన చేసినది.

స్వీడెన్ ప్రతినిధి గున్నర్ జారింగ్ లెబనాన్‌లో అమెరికా సైనికులు దిగడంవల్ల సమితి పరిశీలక బృందం పరిస్థితి మారిపోయినదని అన్నారు.

అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జు ఇంకా సమితి పరిశీలకులు తమ విధుల అక్కడ నెరవేర్చ వచ్చుననే తాము భావిస్తున్నామని అన్నారు.

భద్రతామండలి సమావేశం తర్వాత జపాన్ ప్రతినిధి కోర్కెపై ఈరోజు మధ్యాహ్నానికి వాయిదా వేయబడినది. జారింగ్ లెబనాన్ విదేశీదురాక్రమణకు గురికాగూడదని కోరారు. ఈ చర్చలో పాల్గొన్న యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి లెబనాన్‌కు సమితి బలాల పంపాలన్న అమెరికా తీర్మానాన్ని విమర్శిస్తూ లెబనాన్‌కుఎందుకు ఏకారణములవల్ల సమితి సైన్యాన్ని పంపవలయును అని ప్రశ్నించారు. సోవియట్ డెలిగేట్ సొబొలోవ్ యునైటెడ్ స్టేట్సు వెంటనే తన సైన్యాన్ని ఉపసంహరించాలని లేనిచో రష్యాగూడా తగుచర్య తీసుకొనగలదన్నారు. లెబనాన్‌లో దురాక్రమణను అంతముచేయించడానికి భద్రతామండలి మరియు జనరల్ అసెంబ్లీముందుకు రావాలనికోరారు.

నెహ్రూ ఢిల్లీప్రయాణం

అలహాబాద్, జులై 17

ప్రధాని నెహ్రూ నేటి ఉదయం, వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రితో కలసి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళిపోయారు

విమానాశ్రయంలో అధికార, అనధికార ప్రముఖులు, కాంగ్రెసువాదులు వీడ్కోలిచ్చారు.

ఆనందభవనంనుండి బందారాలి విమానాశ్రయానికి వెళ్ళేమార్గంలో అలహాబాద్ మ్యూజియంలో 15 నిమిషాలు గడిపారు.

శ్రీనెహ్రూ అసలు నేటి ఉదయం యిక్కడినుండి బయలుదేరి లక్నో వెళ్ళవలసి ఉంది. కాని మధ్యప్రాచ్యంలోని తీవ్రపరిణామాల దృష్ట్యా ఆయన లక్నో పర్యటనను రద్దుచేసుకొని ఢిల్లీ వెళ్ళిపోయారు.

రేవుకార్మికులగూర్చి చౌదరి కమిటీ రిపోర్టు

అంగీకరించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి

కొత్తఢిల్లీ, జులై 17

రేవు మరియు డాక్ కార్మికులపరిస్థితులపై చౌదరి కమిటీచేసిన సిఫారసుల అంగీకరించవలసినదిగా ఇండియన్ నేషనల్ డాక్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రభుత్వానికి ఒక మెమొరాండాన్ని సమర్పించినది.

రేవుకార్మికుల పరిస్థితుల అభివృద్ధికి తమఅభిప్రాయాలు తెలుపవలసినదిగా ట్రాన్స్‌పోర్టు మంత్రి చేసిన సూచనపై ఈ మెమొరాండం సమర్పించడమైనది.

అమెరికాకు రష్యా ఆక్షేపణ

మాస్కో, జులై 17

లెబనాన్‌కు అమెరికా సైన్యాన్ని పంపినందుకు ఆక్షేపణలేఖను ఇక్కడి యు. ఎస్. దౌత్య కార్యాలయానికి సోవియట్ ప్రభుత్వం అందచేసినది. అమెరికా తన సైన్యాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని గూడా కోరినది.

9 వ వారము

శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీవారి

శ్రీ కృష్ణ మాయ

తా॥ నాగేశ్వరరావు, రఘురామయ్య, వి.సుబ్బారావు, జమున

రీగల్

హైదరాబాదు

ఫ్రమియారిలిజ్.

Trupix

విళంబి సం॥ అధికశ్రావణ శు॥ నిరియ రా. 8-22 అశ్లేష. రా 2-51 సా. వ. 4-14 మొ: 5 45 వరకు. (శాలివాహన శకము: 27-4-1880) 1958 జూలై 18 శుక్రవారము.

ఇంటింట ప్రయోగము

పరమాణుశక్తి ప్రయోగశాలలు ప్రపంచమునందు కొన్ని నగరములందున్నవి. ఆ శక్తివలన కల్గిన జ్ఞాన దీపిక ఇంటింటా గ్రామగ్రామాన ప్రకాశించవలెనని మన ఉద్యమ తాత్పర్యము. ప్రతి గృహము, ప్రతి గ్రామము పరమాణు శక్తి ప్రయోగశాల కావలెను.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూలై 18 శుక్రవారము

నగరములో మెదడువాపు వ్యాధి

మన దేశములోని కొన్ని ముఖ్య నగరాలలో ఒక క్రొత్త వ్యాధి వ్యాపించుచున్నది. ఈ వ్యాధికి యెక్కువగా పిల్లలు గురియగుచున్నారనియు, ఇందువలన మరణాలుకూడ జరుగుచున్నవనియు వార్తలు తెలుపుచున్నవి. నాగపూర్‌లో యీ వ్యాధి అంటువ్యాధి స్వరూపమును దాల్చినది. ఈ వ్యాధి ప్రభావము హైద్రాబాద్‌లో కూడ యీ వారము గోచరించినది. ఇప్పటివరకు యీ వ్యాధివలన ముగ్గురు చనిపోయినట్లు అధికారరీత్యా తెలియుచున్నది. అందుచేత యీ వ్యాధి విజృంభించకముందుగనే దీని నివారణకు తగిన చర్యలు తీసికొనుట మిక్కిలి అవసరము.

నగరములోని భారత మెడికల్ అసోసియేషన్ శాఖ ఆధ్వర్యమున యీ వ్యాధినిగూర్చి జరిగిన చర్చలో, దీని తక్షణ నిరోధమునకు మరియు నివారణకు గట్టి చర్యలు తీసికొనవలసిన ఆవశ్యకత కలదని ఉద్ఘాటింపబడినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన ఒక వైద్యుడు నాగపూర్ వెళ్ళి అక్కడ జరిగిన నిపుణుల సమావేశములో పాల్గొని, ఈ వ్యాధిని గూర్చిన వివరాలు పరిశీలించి వచ్చుట జరిగినది. ఈ వ్యాధి వ్యాప్తి నిరోధమునుగూర్చి గట్టియే ర్పాటు చేయబడగలదని ఆశించుచున్నాము.

కొందరు నిపుణుల అభిప్రాయము ప్రకారము యీ నూతన వ్యాధి ఒక విధమైన మెదడు జ్వరమని తెలియుచున్నది. ఇటువంటి వ్యాధియొకటి ఇప్పటికి ఇరువదియైదు సంవత్సరాలక్రింద అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వ్యాపించినదనికూడ తెలియుచున్నది. నాలుగు సంవత్సరాల క్రింద లక్నో నగరమునకూడ ఇటువంటిది మరొక వ్యాధి వ్యాపించియుండెను. ప్రస్తుతము హైద్రాబాదు నగరములో తలయెత్తిన యీవ్యాధి నాగపూర్ నుండి దిగుమతియైనట్లు భావించబడుచున్నది. నాగపూర్ కు హైద్రాబాదుకు మధ్య దూరము మూడునూర్లమైళ్ళు మాత్రమే. ఇది యేమంత పెద్ద దూరము కాదు. ఈ వ్యాధి సోకిన నాగపూర్ మొదలైన ప్రాంతాల నుండి ఇతర ప్రాంతాలకు రాకపోకల అదుపునుగూర్చి గట్టి కట్టుబాటులు జరుగవలసియుండును. లేకపోయినచో యీ వ్యాధి దేశములోని ఇతర ప్రదేశాలలో వ్యాపించు ప్రమాదము కలదు.

వైద్యశాస్త్రజ్ఞులు వెల్లడిచేసిన అభిప్రాయము ప్రకారము మురికి ప్రాంతాలలో, పరిశుభ్రతలేని ప్రాంతాలలో యీ వ్యాధి వ్యాపించు ప్రమాదము కలదని తెలియుచున్నది. అందుచేత నగర పరిశుభ్రతనుగూర్చి, మురికి ప్రాంతాలను అభివృద్ధి చేయుటనుగూర్చి ప్రత్యేక శ్రద్ధ వహించవలసియుండును. హైద్రాబాదు నగరములో ఇటువంటి మురికి ప్రాంతాలు చాలకలవు. విశేషించి, యీ వానకాలములో యీ మురికి ప్రాంతాలు మరింత అపరిశుభ్రముగా నుండి, బురదతో నిండి, దోమలతో, ఈగలతో చాలదుస్సహముగా నుండును. హైద్రాబాదు నగర మున్సిపల్ కార్పొరేషన్ యీ ప్రాంతాలను పరిశీలించి, ఇక్కడి మురికిని నిర్మూలించి, వీనిని పరిశుభ్రముగావించు చర్యలను తీసికొనుటకు ప్రత్యేక శ్రద్ధవహించవలసియుండును. హోటళ్ళలో పరిశుభ్రతనుగూర్చి గట్టి యేర్పాటులను చేయవలెను. బజారులో విక్రయించు తినుబండారాలు పరిశుభ్రముగా నుండుటకు తగినచర్యలను తీసికొనవలెను. ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖ యీ విషయమై చురుకుగా పనిజేసి, యీ వ్యాధి వ్యాప్తి ప్రమాదమును నిరోధించవలెను.

ప్రభుత్వ సర్వీసులోని కార్మికునికి కనీస వేతనం రు. 50

ప్రయివేట్ పరిశ్రమలలో రు. 55 కనీస వేతనం యివ్వాలని ప్రభుత్వ సిఫార్సు

హనుమంతరావు కమిటీ నివేదిక: ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జులై 17

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నేడు పారిశ్రామిక కార్మికునికి నెలకు రు. 50 కనీస వేతనాన్ని గ్యారంటీ చేస్తూ ఒక ప్రకటన వెలువరించినది. ఇదిగాక స్థానిక పరిస్థితులకు అనుగుణమైన యింటి అద్దె అలవెన్సు ఉంటుంది. ప్రభుత్వ పరిశ్రమలలోని కార్మికులకేగాక, కొన్ని యితర ప్రభుత్వ సంస్థలకు కూడ యిది వర్తిస్తుంది. ఈ హెచ్చింపు 1955 ఆగస్టు 1 నుండి అమలుకు వస్తుంది. కనీస బేసిక్ వేతనంగా రు. 26 నిర్ణయించబడింది.

నెలకు రు. 100 వరకూ వేతనం వచ్చే తక్కువ వేతనంవచ్చే పనివారలకు (రు. 106 వరకూ స్వల్ప సర్దుబాట్లతో) రు.6 కరువుభత్యాన్ని హెచ్చించడానికికూడ ప్రభుత్వం నిర్ణయించినది. ఈ హెచ్చింపు రు. 50 నరకూ జీతం గలవారికి యిచ్చిన హెచ్చింపులో చేర్చబడుతుంది. అయితే దిన జీతాలవారికి యిది వర్తించదు.

ప్రభుత్వ నిర్ణయం వలన ప్రభుత్వ రంగంలోని సుమారు 80,000 మంది పనివారి జీతాలు హెచ్చించబడినట్లు కాగలదు. తక్కువ వేతనంవచ్చే కార్మికుడు ఈనిర్ణయాలవలన రు. 10 నుండి రు. 15 వరకూ అధిక వేతనాన్ని పొందుతాడు.

రాష్ట్రప్రభుత్వం నేడు హనుమంతరావు కమిటీ నిర్ణయాల్ని పత్రికలకు విడుదలచేసింది. పూర్వ హైద్రాబాద్ ప్రభుత్వం ప్రయివేట్ మరియు పబ్లిక్ రంగాలలోని కార్మికుల వేతనాల వ్యవస్థను పరిశీలించడానికి ఈకమిటీని నియమించినది.

ఈసిఫార్సులు తెలంగాణ ప్రాంతానికే పరిమితమైనవైనా, ఈ ప్రయోజనాల్ని మొత్తం రాష్ట్రానికంతకూ విస్తరింపజేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినది.

ప్రయివేటు రంగం విషయమై కార్మికులకు రు. 55 కనీస వేతనం యింటి అద్దె అలవెన్సు యివ్వాలని ప్రభుత్వం సిఫార్సు చేస్తుంది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి నేటి పత్రికా విలేఖరుల సమావేశములో ఈ నిర్ణయాల్ని ప్రకటిస్తూ ప్రయివేట్ పరిశ్రమలు ఈ సిఫార్సుల్ని అమలుజరిపేటట్లు శాసనాన్ని రూపొందించడం ప్రస్తుతం అవసరమని తాను భావించడం లేదన్నారు. "అవసరమైతే" ఆ విషయం పరిశీలించగలమన్నారు.

హనుమంతరావు కమిటీ ప్రభుత్వ రంగంలోని కార్మికులందరికీ బేసిక్ వేతనం, కరువుభత్యం కలిపి కనీస వేతనంగా రు. 60 ప్రయివేట్ రంగములో రు. 65 ఉండాలని సిఫార్సు చేసింది. కాని ప్రభుత్వం రు. 50 మరియు యింటి అద్దె అలవెన్సు యివ్వాలని నిర్ణయించినది.

తాను సూచించిన కనీస వేతనాన్ని రు. 26 కనీస వేతనం మిగిలినది కరువుభత్యంగా విభాగించాలని కమిటీ సూచించినది. కరువుభత్యాన్ని జీవన వ్యయ ప్రమాణ సూచిక ననుసరించి ఏర్పాటు చేయాలనికూడ సిఫార్సు చేసింది.

కార్మికుల వర్గీకరణను క్రమపరిచి వివిధ రకాల కార్మికుల వేతనాల స్కేల్సును రివైజు చేయాలనికూడ కమిటీ సిఫార్సుచేసింది.

ఈ సందర్భంలో విడుదల చేయబడిన పత్రికా ప్రకటనలో యిలా ఉంది: "నిజానికి ప్రభుత్వం హనుమంతరావు కమిటీ నివేదికలోని ప్రధాన సూత్రాల్ని ఆమోదించినది. కనీస వేతనం విషయమై ప్రభుత్వం కమిటీ సిఫార్సుచేసిన దానికంటె సుమారు రు. 5 ను తగ్గించినది".

ఇతర తక్కువ ఆదాయం వచ్చే వారికి అదనంగా రు. 6 కరువు భత్యం పెరగడంతో యిక రాష్ట్రంలో ప్రజల పన్నులు చెల్లించే సామర్థ్యం, ద్వితీయ ప్రణాళికద్వారా అభివృద్ధి పనులకు ఖర్చుచేయడంలో సంతృప్తికరం కాని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా యిక ఎక్కువ హెచ్చింపు సాధ్యపడదని పేర్కొనబడింది.

కార్మికులు ఈ హెచ్చింపును పరికటించిన పరిస్థితిని గమనించి ఈనిర్ణయాల్ని ఆమోదించి యిక అభివృద్ధిని సాధించి రాష్ట్ర ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలు జరపడంలో సమర్థవంతంగా పనిచేయగలరనే ఆశాభావాన్ని ప్రభుత్వం ప్రకటించినది.

"మేము యింతకంటె ఎక్కువ సహాయం చేయలేము" అని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం నివేదికను జాగ్రత్తగా పరిశీలించినదనీ, ఆ సిఫార్సుల వలన రాష్ట్రప్రభుత్వం ఎంత ఆదనంగా ఖర్చు చేయవలసివస్తుందో పరిశీలించినదనీ ముఖ్యమంత్రి అన్నారు. అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుపై పెద్ద ప్రభావాన్ని చేయగల ద్వితీయ ప్రణాళికలోని అభివృద్ధి ప్రాజక్టులవిషయంకూడ దృష్టిలో ఉంచుకొనే వ్యవహరించాలని ఆయన అన్నారు.

పే కమిటీ

ఇటీవల ఏర్పాటు చేయబడిన పే కమిటీ పారిశ్రామికేతర ఉద్యోగుల జీతాల వ్యవస్థను పరిశీలించేటప్పుడు ప్రభుత్వం నిర్వహించే వాణిజ్య పారిశ్రామిక సంస్థలలోని వేతనాల సంబంధాల్ని కూడ గమనిస్తుంది.

కరువుభత్యాన్ని జీవన వ్యయ ప్రమాణ సూచిక ప్రకారం నిర్ణయించాలనే సిఫార్సును ప్రభుత్వం ఆమోదించలేదనీ, దానివలన చాల ధన వ్యయం అవుతుందనీ ప్రభుత్వంపేర్కొన్నది.

ఇప్పటి వేతనాల హెచ్చింపులో తెలంగాణ జిల్లాలలో కొందరు కార్మికులకు, ఆంధ్ర పేపర్ మిల్సు (రాజమండ్రి) వారికి లోగడయిచ్చిన "అడ్‌హాక్" హెచ్చింపు చేరి ఉంటుందని పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది.

(యు- పి-ఐ-)

ముఖ్య మంత్రి వివరణ

ఎ. ఎన్. ఎస్. విలేఖరి యింకా యిలా వ్రాస్తున్నాడు. "హనుమంతరావు కమిటీ నివేదికపై ప్రభుత్వం గైకొన్న నిర్ణయం వలన ప్రభుత్వానికి చెప్పుకోదగ్గంత అదనపు వ్యయం అవుతుందని ముఖ్య మంత్రి విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు. అయితే కచ్చితంగా ఎంత వ్యయం అవుతుందో ఆయన చెప్పలేదు. ఆ విషయాన్ని యిప్పుడే చెప్పడం సాధ్యం కాదనీ, వీటివలన ఎంత మందికి ఎంతెంత ఆదనపు వేతనం లభించినదో చూచిన తరువాతనే పరిస్థితి తెలుస్తుందని ఆయన అన్నారు.

ప్రయివేట్ రంగంలోనివారుకూడ కమిటీ సిఫార్సుల ప్రకారం వేతనాలివ్వాలని ప్రభుత్వం కోరినా వారట్లు యిచ్చితీరాలని కోరే హక్కు చట్టరీత్యా ప్రభుత్వానికి లేదని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు

రైళ్ళ అటకాయింపు

కలకత్తా, జులై 17

దాదాపు రెండువేల కార్మికులు ఉత్తర పారాలో రైల్వే లైనుకు అడ్డంగా పడుకొని నిన్న మధ్యాహ్నం రెండు గంటలవరకు రైళ్ళ రాకపోకలను ఆపివేశారు. హౌరా తారకేశ్వర్ లోకల్ ట్రయిను ఆలస్యంగా వచ్చినందుకు ఆక్షేపణగా వీరిలా చేశారు. పోలీసుల రాకతో వీరు ఎక్కడివారక్కడ వెళ్ళిపోయినారు.

లెబనాన్‌లో సమితి పరిశీలకులు ఇక చేయాల్సినది లేదు

పరిస్థితి క్లిష్టరూపాన్ని దాల్చినందుకు ప్రధాని నెహ్రూ ఆందోళన

కొత్తఢిల్లీ, జులై 17

లెబనాన్‌లో యునైటెడ్ స్టేట్సు జోక్యందృష్ట్యా అక్కడ సమితి పరిశీలకులు ఉండిచేయవలసిన పని ఏదీ లేదని ప్రధాని నెహ్రూ ఇక్కడ అభిప్రాయపడినారు.

యు పి. లోని కాటక ప్రాంతాల పరిశీలించి ఇక్కడికి తిరిగివచ్చిన ప్రధానినెహ్రూ పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ విదేశీ జోక్యం ఎవ్వడు ఉపద్రవ కరమేనని ఈ దృష్టితోనే లెబనాన్ పరిణామాల ఆసక్తితో పరిశీలిస్తున్నామని అన్నారు. విదేశీ జోక్యంవల్ల అన్నిరకాల క్లిష్టతలు ఉత్పన్నమవుతవి. ఇప్పుడు ఈ వ్యవహారం చాలా క్లిష్టంగా తయారయినది అని సూచించారు.

లెబనాన్‌నుండి యునైటెడ్‌స్టేట్స్ సైన్యాల ఉపసంహరణకు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు మీరేమైన అపీల్ చేయనున్నారా? అని ఒక విలేకరి ప్రశ్నింపగా నేను ఎవరికీ అట్టి విజ్ఞప్తి చేయలేదు అని పేర్కొన్నారు.

తమకు మార్షల్ టిటో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ కెనడా ప్రధాని డిఫెన్‌బేకర్‌లనుండి సందేశాలువచ్చినవని ప్రధాని ధ్రువపరచారు. కాని వాటిలోని అంశాల వెల్లడింపదలవలేదు. రహస్యమూ వ్యక్తిగతమైన ఆ లేఖాంశాల తెలుపజాలనన్నారు.

మధ్యప్రాచ్య పరిస్థితి క్లిష్టమవుతుండగా ప్రేక్షకునివలె మేముచూస్తూ ఊరకుండలేమని సోవియట్ రష్యా చేసిన ప్రకటన ఈ పరిస్థితిని మరింత ప్రమాద భావితం చేయడంలేదా? అని మరొకరు అడుగగా నేను ఎట్లా చెప్పగలను అని అన్నారు.

లెబనాన్‌లోని సమితి బలాన్ని పెంచినట్లయితే తమ సైన్యాన్ని ఉపసంహరించుకొన నున్నటుల యునైటెడ్ స్టేట్సు చేసిన ప్రతిపాదనపై వేయబడిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ వస్తుత పరిస్థితుల్లో సమితి పరిశీలకులవల్ల ఏమైన ఉపయోగమున్నదా? అనేదే ఇప్పటి ప్రశ్న అని ఇప్పుడు లెబనాన్‌లో పరిస్థితి పూర్తిగా మారిపోయినదని ఇప్పుడు సమితి పరిశీలకులు చేయవలసిన పనేమిటో తెలియడంలేదని అన్నారు.

ఇరాక్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని తనను గుర్తింపవలసినదిగా కోరినదా? అని అడుగగా ఇప్పటివరకు అట్టి సమాచారమేమీ తెలియరాలేదన్నారు. పశ్చిమ ఆసియాలోని పరిణామాలపై బ్రిటిష్ ప్రధాని ఏమైనా హామీ ఇచ్చారా అని మరి ఒకరు అడుగగా ఆ విషయాలు ఏమీ చెప్పుటకు వీలులేదన్నారు.

బాలికను అపహరించిన యువకునికి శిక్ష

న్యూఢిల్లీ, జులై 17

17 సంవత్సరాల బాలికను అపహరించిన నేరానికి మోహన్ లాల్ అనే శాన్ సింగ్ నగర యువకునికి ఢిల్లీ అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి ఎ. ఎస్. గిలని మూడేండ్ల కఠిన శిక్షను విధించారు.

ఆ బాలిక ముద్దాయికి చెందిన యింటిలో తన తలిదండ్రులతో ఉండేదట. మోహన్‌లాల్ నడవడి మంచిది కాదని శంకించి వారు అతని యింటి నుండి వెళ్ళిపోయారు. 1957 ఆగస్టు 5వ తేదీన రాత్రి 9 గంటలకు ముద్దాయి వారింటికివెళ్ళి ఆ బాలికను అపహరించాడు. పోలీసులు రెండు రోజుల అనంతరం ఆమెను అతనినుండి విడిపించారు.

అవ్వాసీ డిటెన్షన్

ప్రభుత్వం విధించు షర్తులకు లోబడి విడుదలపొందుటకు సంసిద్ధత

హైద్రాబాద్, జులై 7

ఇత్తెహాదుల్ ముసల్మీన్ అధ్యక్షులు అబ్దుల్ వాహిద్ అవ్వాసీ పాలియస్ కార్పస్ రిట్ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రారెడ్డిజస్టిస్ ఎన్. కుమరయ్యలతో కూడుకొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజనల్ బెంచిముందు వాదనలుపూర్తి అయిన తర్వాత పిటిషనర్ తరపున వ్యాయవాది పీర్ భాయి అవ్వాసీ కొన్నిషర్తులకు లోబడి విడుదల కాదలుస్తున్నాడని తెలిపినాడు.

దానిపై న్యాయమూర్తులు తమకు ఈప్రతిపాదనపై ఎట్టిఅభ్యంతరం లేదని అడ్వొకేట్ జనరల్ నరసరాజును ఈ విషయమై అవ్వాసీతో సంప్రదించి ప్రభుత్వానికి తెలుపవలసినదిగా ఆదేశించారు. పిటిషన్‌పై జడ్జిమెంట్ ఇచ్చుట ఈనెల 18 వ తేదీ వరకు ఆపి ఉంచబడినది.

గ్రామస్థులచే 181 బస్తాల ధాన్యం దోపిడి

బియ్యపు మిల్లుకు తీసుకొనిపోబడుచుండగా

కలకత్తా, జులై 17

బనకురా జిల్లాలో దారకేశ్వర్ నది వద్ద 21 బండ్లపై 181 బస్తాల వడ్లు తీసుకొనిపోబడుచుండగా దాదాపు వందమంది గ్రామస్థులు వానిని అటకాయించి పూర్తి ధాన్యాన్ని దోచివేశారు.

ఈధాన్యం ఒక బియ్యపు మిల్లుకు చేరవేయబడుచుండెను. ఈసందర్భములో పోలీసులుపదముగురిని అరెస్టు చేశారు. వారినుండి దోచబడిన ధాన్యంలోచాలాభాగంపట్టుకున్నారు.

కాంగ్రెసువారు కీచులాటలు మాని దేశాభ్యున్నతికి కృషి చేయాలి

వరంగల్ సభలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి విజ్ఞప్తి

వరంగల్లు, జులై 15

"దేశం ఆహార రంగంలో స్వయం సమృద్ధం కావటానికి అధికోత్పత్తిని సాధించి దారిద్ర్యంతో యుద్ధంచేయాలి. పంచవర్ష ప్రణాళిక దిగ్విజయానికి పొదుపు ఉద్యమాన్ని బాగా ప్రచారంచేసి ప్రజల సహకారాన్ని కాంగ్రెసు కార్యకర్తలు ఇతోధికంగా సాధించాలి" అని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి నేడిచట జరిగిన బహిరంగ సభలో ఉద్బోధించారు.

ఈ సభను పట్టణ కాంగ్రెసు ఏర్పాటుచేసింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యతిరాజరావు అధ్యక్షత వహించారు.

శ్రీ రంగారెడ్డి నేడిచటకి రాగానే డాక్ బంగ్లావద్ద వారికి కాంగ్రెసు కార్యకర్తలు, స్థానిక నాయకులు స్వాగతమిచ్చారు. మధ్యాహ్నం జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో శ్రీ రంగారెడ్డి ప్రసంగించారు.

సాయంకాలం రామలింగేశ్వరాలయంలో జరిగిన బహిరంగ సభకు చాలా మంది జనం వచ్చారు. పట్టణ కాంగ్రెసు సంఘ పక్షాన అధ్యక్షులు శ్రీ డా॥ టి. యస్. మూర్తి, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు పక్షాన శ్రీ వి. గోవిందరావు ప్రవ్రేధమంగా నగరానికి విచ్చేసిన శ్రీ రంగారెడ్డికి స్వాగత పత్రాల సమర్పించారు. ఆయన సేవా ప్రశంసచేస్తూ సభికులకు పరిచయంచేశారు యతిరాజరావుగారు. శ్రీ రంగారెడ్డి తమ ఉపన్యాసంలో ఇట్లా చెప్పారు:

"కాంగ్రెసుయొక్క లక్ష్యం సర్వసంపూర్ణమైన స్వరాజ్య సాధన, వర్గరహిత సమాజ నిర్మాణం, ఈ లక్ష్యసాధనలో ధనిక, బీద, స్త్రీ, పురుష, బాల, వృద్ధ భేదాలతో నిమిత్తం లేకుండా జనం కాంగ్రెసు అండన వుంది. ఈ లక్ష్యం ఇంకా పూర్తిగా సాధించబడలేదు దేశంలో ఇంకా ఆకలి మంటలు,అవిద్య, నిర్వ్యాపారత నిర్మూలించబడలేదు. పది సంవత్సరాల పరిపాలనలో కాంగ్రెసుచేసినదేమిటి అన్నది ప్రశ్న. ఇట్లా ప్రశ్న ఉత్పన్నం కావటానికి కారణం ఒక్కటే "ఆర్థిక స్వాతంత్ర్య సాధన పూర్తికాకపోవటం" స్వరాజ్య సాధనకోసం అపారత్యాగాలు చేసిన మనం అవిరామకృషి చేసిన మనం ఆర్థిక స్వాతంత్ర్యం సాధించటానికి ముందుకు రావాల్సి వుంది. త్యాగంచేయాల్సి వుంది.

వ్యవసాయదారులు అధికంగా పంటలు పండించాలి. ఇంకా విదేశాలనుండి దిగుమతి చేసుకోవటం జరుగుచున్నది. వ్యవసాయాభివృద్ధికి కావలసిన నీటివనరులు మనదేశంలో కొల్లలు కొల్లలుగా కనుపిస్తాయి. వీనినుండి కావలసినంత లాభం పొందటానికి ప్రజలు ప్రభుత్వం పరస్పర సహకారంతో ముందడుగు వేయాలి నడుం కట్టాలి. అనేక నదులపై ఆనకట్టలు నిర్మించటం జరుగుచున్నది. ఇంకా ఎన్నో నిర్మించాల్సినవి యున్నవి. అందుకు ప్రజాసహకారం కావాలి.పది సంవత్సరాలైనా ఇంకా ఇదేమి నినాదం అనుకోవటం పొరపాటు. మన దేశం పరిపూర్ణ ప్రజాస్వామిక సిద్ధాంతాలపై నడుస్తున్నది. రక్తరహిత విప్లవంతో సాధించినస్వాతంత్ర్యం తర్వాత మనకీసిద్ధాంతాలున్నవి కాని నిరంకుశత్వం లేదు.

నైనాపోలిక మనకు చెల్లదు, మున్నూరు మైళ్ళ కాలువను మూడు రోజుల్లో ప్రజలు త్రవ్వారంటే నిరంకుశ వ్యవస్థనుగూర్చి వేరుగా చెప్పనక్కరయేలేదు అన్నారు రంగారెడ్డి.

ఆయన తర్వాత ప్రపంచంలో రాజకీయంగా ఎంతటి సంక్షోభం, అశాంతి చెలరేగుతున్నదో వివరించారు. ప్రపంచానికి శాంతిని ప్రసాదించగలది ఒక్క భారతదేశమేనన్నది నానాటికి దృఢమైన విశ్వాసమని అని ఆయనచెప్పారు.

స్వాతంత్ర్యంవచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో అనేక నిత్య జీవితావసర వస్తువుల సమృద్ధిని సాధించగలిగింది. సంస్థానాల లీనీకరణ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణవంటి పరిపాలనను సుస్థిరం చేసి దేశ ఐక్యతను పటిష్టం చేయగల అపూర్వ రాజకీయ పరిణామాలను కాంగ్రెసు ప్రభుత్వం సాధించిందన్నారు.

అయితే ఈలాంటి మహాసంస్థలో క్రమశిక్షణలేని కొందరున్నారు. మరికొందరు అధికార వ్యామోహంతో స్వార్థులు చేరారు. రాష్ట్రకాంగ్రెసులోనూవున్నారు.స్థానికసంస్థల నియోజక వర్గాలలో 27ఎగువసభ స్థానాలను గెల్చుకొనవలసిన కాంగ్రెసు 22 నే గెల్చుకొనటానికి కారణం ఈ క్రమశిక్షణారాహిత్యమే.

వరంగల్లులో మెడికల్ కాలేజి స్థాపించాలని కృషి జరుగుచున్నదనీ ప్రజలు విరివిగా విరాళాల నివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతా కాంగ్రెసులో సుశిక్షిత సైన్యంలా పనిచేసి దేశాభ్యుదయానికై కృషి సల్పాలని కీచులాటలు మానుమని ఆయనవిజ్ఞప్తి కావించారు. (మా. వి)

కేరళలో విద్యార్థుల ఆందోళన

144 సెక్షన్ విధింపు

త్రివేండ్రం, జూలై 17

వాటర్ ట్రాన్స్‌పోర్టు సర్వీసులో రేట్లను తగ్గించాలనే ఆందోళనలో అలెప్పీ జిల్లాలో విద్యార్థుల్ని రెచ్చగొట్టాలని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు సంఘ విద్రోహక శక్తులు ప్రయత్నిస్తున్నట్లు కేరళ ప్రభుత్వం విమర్శించినది.

అలెప్పీలో 144వ సెక్షన్‌ను విధించడానికి కారణాలను వివరిస్తూ శాసన ధిక్కారాన్ని గావించేవారిపై పోలీసులు చర్యతీసుకోవలసిన పరిస్థితి ఏర్పడినట్లు గత రాత్రి ప్రభుత్వానికి వార్తలు చేరినవని ప్రభుత్వ ప్రకటన పేర్కొన్నది. పోలీసులు బలప్రయోగం చేయవలసిన పరిస్థితిని కొందరు ప్రజలు కల్గిస్తున్నందుకు ప్రభుత్వం విచారం వెలిబుచ్చినది.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో కలతల్ని కల్గించాలని ప్రయత్నిస్తున్న కొన్ని వర్గాలు విద్యార్థుల్ని మారుప్రోత్సాహాల్ని పట్టిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రభుత్వం పరిస్థితిని మెరుగు పర్చడానికి ప్రయత్నించినది. కాని బోట్లను పాడుచేయడం మున్నగు పనులలో విద్యార్థులు నిమగ్నమైనందున 144 సెక్షన్‌ను విధించవలసి వచ్చింది.

జూలై 21న నగరానికి శ్రీ ప్రకాశ రాక

జూలై 26 న శ్రీ వి. వి. గిరి రాక

హైద్రాబాద్, జులై 17

బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ కొద్ది రోజుల పర్యటన నిమిత్తం జులై 21వ తేదీన హైద్రాబాద్ వస్తున్నారు. అనుమయంలో ఆయన నాగార్జున సాగర్ ప్రాజక్టుడాం ప్రాంతమునకు కూడవెళ్ళి అక్కడివని, బౌద్ధ శిథిలాలను చ

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమీషన్

డెహరాడూన్ సైనిక్‌స్కూల్ లో (పూర్వపు ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మిలిటరి కాలేజి) ప్రవేశమునకు హైద్రాబాద్ (దక్కన్) నందు 1958 సెప్టెంబర్ 2, 3 తేదీలలో పరీక్షలుజరుపబడును.

డెహరాడూన్, సైనిక్ స్కూల్‌లో ప్రవేశమునకు తదుపరి పరీక్షను 1958 నవంబర్ 2, 3 తేదీలలో సెక్రెటరి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, హైద్రాబాద్ (దక్కన్) నందు జరుపబడునని ఇందు మూలమున తెలియజేయనైనది.

ఈ పరీక్షలో వ్రాత మరియు నోటిపరీక్షలు గలిగియుండును.

ఆంధ్రప్రదేశ్‌లో నివసించు అభ్యర్థులనుండి నిర్ణీత ఫారములలో (డూప్లికేట్) దరఖాస్తులు అవసరమయిన సర్టిఫికెట్లతో జిల్లాకలెక్టరు ద్వారా సెక్రెటరి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, హైద్రాబాద్ (దక్కన్) వారికి 1958 ఆగస్టు 1వ తేదీలోపు అందునట్లు పంపవలెను. సైనిక్ స్కూలులో ప్రవేశమునకు వచ్చు అభ్యర్థులు 1959 జనవరి 20 తేదికి 11 సం॥ నిండి, 12 సం॥ లు పూర్తికానివయస్సు కలిగి యుండవలెను.

వయసు పరిమితిలో సడలింపులేదు.

నిమ్నతరగతి, కొండజాతుల విద్యార్థులకు సంవత్సరమునకు రు. 1500/- లకు బదులు రు. 750/- తగ్గింపురేటు ఇవ్వబడును.

దరఖాస్తుఫారములు, శిక్షణ కోర్సుకు సంబంధించినపూర్తివివరములు స్పెసిమన్ ప్రశ్నపత్రములు మున్నగునవి సెక్రెటరి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, మహాభూపాల్ మంజిల్, హైద్రాబాద్ (ద) నుండి పొందవచ్చును.

బ్రహ్మాండమైన వేలం

నగర మధ్యన వ్యాపార కేంద్రములో గల ఆస్తిని కొనుటకు

స్వర్ణావకాశము.

నయాపుల్ నుండి ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి పోవు దారిలో సిమెంట్ రోడ్‌పైన నిమానీ దర్బార్ హోటల్ ప్రక్కనగల మల్లీలు (దుకాణములు)

1958 జూలై 19 వ తేదీ రేపే ఉ॥ 10-0 గం॥

గొప్ప వేలం జరుపబడును.

విడిగా ఒక మల్లీకాని లేక మొత్తము గాని వేలంలో ఎక్కువ పాట దారుకు మాచే విక్రయించబడును.

వివరములు గల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

జె. మూసా అండ్ సన్సు

ఆక్షనీర్స్ దివాన్ దేవిడి

ఫోన్: నెం. 5111.

7 వ మహత్తర వారము.

సిప్పి ఫిలిమ్స్

12,0' CLOCK

(REVISED) (12 గంటలు)

తారాగణం: గురుదత్, వహీదా రెహమాన్, కళికళ, రహమాన్, టమ్ టమ్, హెలెన్, జానీవాకర్.

అశోక్- హైద్రాబాద్.

నేడు 3-30 గం॥ మ్యాటినీ.

(Trupix) విజయ 8 లీజ్.

6 వ సంయుక్త వారము

ప్రతిభాచిత్రం

దొంగలున్నారు - జాగ్రత్త



నటవర్గము :- * జగ్గయ్య, * జి. వరలక్ష్మి, * గిరిజ, * హేమలత, * గుమ్మడి. * చదలవాడ, * సీతారామ్, * రాజనాల, * రమణారెడ్డి, * సి. యస్. ఆర్, * బాలకృష్ణ, * శివరావు.

కమల్ & ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు; 3-30, 6-0, 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్.

(CIMA) పూరా విడుదల.

రేడియో

హైద్రాబాద్

శనివారం, జూలై 19

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (8), 7-00 తె-వా, 7-15 ఎ. ఆర్. వెంకటరామన్ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటక సంగీత పాఠము 8-45 సుగమ్ సంగీత్ (8), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్ర జగత్ (8) 1-00 వనితావాణి (విజయవాడనుండి 8లే) 1-30 చిత్రసీమ (8), 1-50 తె-వా, 2-00 సుగమ సంగీతము (8), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (8), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 4-00 బాలానందం 4-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామీణ సీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 కాలువలద్వారా రవానా ప్రసంగము (విజయవాడ నుండి 8లే) 7-40 విరామ సంగీతము (8), 7-45 ప్రసంగము (ఉర్దూ), 8-00 ఆంగ్లములో ప్రసంగం 8-15 సుగమ్ సంగీత్ (8), 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 విరామ సంగీతము (8), 8-45 సుగమ్ సంగీత్ (8), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి 8లే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

.....

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని (ఎ-8). 7-00 తె-వా, 7-15 కామాక్షీ సుప్రహ్మణ్యం 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి 1-30 విరామ సంగీతము 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15గ్రామస్థులకార్యక్రమము 7-30 కాలువలద్వారా రవానా ప్రసంగము శ్రీవటూరి నాగభూషణ రావు 7-40 లయవిన్యాసంమృదంగం: నిలయ విద్వాంసుడు 7-50 రేడియో వార్తా వాహిని 8-00 కామాక్షీ సుప్రహ్మణ్యం 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 సుగమ్ సంగీత్ (8), 9-00 అం-వా, 9-15 హిం-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి 8లే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అలహాబాద్ జిల్లా ఖామ ప్రాంతాలలో నెహ్రూ పర్యటన

అలహాబాద్, జులై 16

ప్రధాని నెహ్రూ రెండవ (చివరి) రోజు కార్యక్రమం నేటి ఉదయం ప్రారంభమైనది. ఇక్కడకుసమీపంలో గలనైనిలోని పారిశ్రామిక కాలనీని నేటి ఉదయం ఆయన ప్రగ్ధమంగా సందర్శించారు.

ఆ కాలనీనుండి ప్రధాని నెహ్రూ, వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీలాల్ బహద్దర్ శాస్త్రితో కలసి అలహాబాద్ జిల్లాలోని ఖామ ప్రాంతాలైన మెజ, కర్చన తాలూకాలలో పర్యటించారు. అక్కడి ఖామ పరిస్థితుల్ని స్వయంగా చూసి మధ్యాహ్నం అలహాబాద్‌కు తిరిగి వచ్చారు.

సూత్నఇరాక్ రిపబ్లిక్

జకోస్లవేకియా, రుమానియా, పోలెండ్‌లచే పరిగణన

డెమాస్కస్, జులై 17

ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని జకోస్లవేకియా, రుమానియా, పోలెండ్ దేశాలు గుర్తించాయి.

ఇండియాలో అమెరికా చర్య:అభిప్రాయాలు

న్యూఢిల్లీ, జులై 17

భారతప్రభుత్వం ఇంకా ఇరాక్ సమస్యపై స్పష్టమైన అభిప్రాయాలు వెల్లడించలేదు. జోర్డాన్ విదేశీ సాయాన్ని అర్థించినట్లుకూడా ఇక్కడికి వార్త చేరలేదట

లెబనాన్ ప్రతిపక్షాల జాతీయ ఫ్రంట్ ప్రతినిధి లెబనాన్ సోషలిస్టు సోషలిస్టు అంతర్జాతీయ వ్యవస్థ సభ్యుడునగు డా॥క్లోవిస్ మాక్సీనిర్ వైతికంగా రాజకీయంగా రాయబార స్థాయిలో లెబనాన్ పోరాటానికి మద్దతు నివ్వవలసిందిగా అన్ని ప్రభుత్వాలకూ విజ్ఞప్తి చేశాడు. బీరుట్‌లోని అమెరికా రాయబారి మెక్లింటాక్, హామర్షెల్డు వలెనే పోరాట సమస్య అంతరంగిక విషయమని వ్రాశాడని అయినా అమెరికా వినకయీ పరిస్థితుల్లో సేనల్ని పంపడం దారుణమని ఆతడు విలేకరులగోష్ఠిలో అన్నాడు. బాగ్దాద్ సంధి విచ్ఛిన్నమైతే పశ్చిమ ఆసియాలో తమ పట్టు సడలి పోతుందన్న ఆదుర్దాతో అమెరికా పనిచేస్తున్నదని ఆతడన్నాడు. ఇదివరకువలె రెండు బ్లాకులుగా కాక అరబ్ రాజ్యాలన్నీ యిప్పుడొకే బ్లాకుగా తయారయ్యాయని ఆతడు ప్రస్తావించాడు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో కమ్యూనిస్టుపార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ బంకిం ముఖర్జీ అమెరికా చర్యను ప్రస్తావించి ఇది ప్రపంచ శాంతికి గొడ్డలిపెట్టు అని భారతప్రభుత్వం అమెరికాకు నిరసన తెలిపేట్లు సిఫారసు చేయాలనీ కోరాడు. అఖిల భారత ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్.జి. గోరే ఎం.పి. అమెరికా చర్యను ఖండించారు. దేశ మంతటా లెబనాన్ పోరాటాన్ని బలపరుస్తూ సభలు జరుపాలని పి.ఎస్.పి. ఆదేశించిందికూడా. సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు మధులిమాయేకూడా అమెరికా చర్యను వ్యతిరేకించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ పి.సి. జోషీ ప్రకటనచేస్తూ భారత ప్రభుత్వము ప్రధాని నెహ్రూ అమెరికా చర్యపట్ల కఠినంగా ఉండి నిరసన తెలుపాలన్నారు. అరబ్ స్వాతంత్ర్య పోరాటాన్ని ఆంగ్లోఅమెరికన్ శక్తులు అణచకుండా ప్రధానినెహ్రూ జోక్యం కల్పించుకోవాలని ప. బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ తీర్మానించింది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ అమెరికా సేనల్ని పంపవలసిన కారణాలు నమ్మించదగ్గవిగా లేవనీ యిప్పటికైనా శాంతికై ప్రయత్నించాల్సిందిగా అమెరికాను అర్థించ వచ్చునని ఇండియామాత్రం ఇటువంటి పరాయి జోక్యాలను అంగీకరించదనీ ప్రకటించారు.

జపాన్ ఆందోళన

టోక్యో, జులై 16: లెబనాన్‌కు అమెరికా సేనలు పంపడంవల్ల ఆ సమస్య శాంతియుత పరిష్కారావకాశాలు మృగ్యమైనాయని జపాన్ ఆతురత వెల్లడించింది. నేడిక్కడ ఉన్నతాధికార చర్చలు జరిగాయి. అమెరికాచర్య ఐక్యరాజ్యసమితి ఛార్టరును ఉల్లంఘించడంగా మాత్రం జపాన్ భావించడంలేదు. కాని భద్రతాసమితి లెబనాన్ విషయంపై పని చేస్తుండగానే యీ సేనలు పంపడం బాగులేదని అభిప్రాయం వెల్లడించబడుతున్నది. జపాన్ విదేశాంగమంత్రి ఫుజుయామా యీ విషయాన్నే ఐసెన్‌హోవర్‌కు సందేశ రూపంగా తెలియబరిచాడు. ఏమైనా భద్రతాసంఘంలో అమెరికా తీర్మానానికి అనుకూలంగా, రష్యా తీర్మానానికి తటస్థంగా ఉండాలని జపాన్ నిర్ణయించినట్లు తెలిసింది.

లెబనాన్ విప్లవకారులకు సహాయం

మిత్రరాజ్యాలకు అపీల్‌కై యోచన

కైరో, జులై 17

లెబనాన్ ప్రతిపక్షనాయకుడు సాఎబ్‌సలీమ్ లెబనాన్ సైన్యంతో తిరుగుబాటుదారులు యుద్ధవిరమణకు దిగాలని తాము ఉత్తర్వుచేసినటుల వ్యాపించినవదంతుల ఖండించారు.

లెబనాన్ తిరుగుబాటుదారులసహాయార్థం సేనల పంపవలసినదిగా మిత్రరాజ్యాలకు తాము విజ్ఞప్తిచేయనున్నటుల ఈతను తెలిపారు.

బి. కాం. కోర్సు

హైద్రాబాద్, జులై 17

హెచ్.ఎస్.సి. పరీక్షలో ఒకేసారి కాక విడివిడిగా ఉత్తీర్ణులై మొత్తం మీద 35 శాతమునకు తక్కువమార్కులు సాధించి హైదరాబాదులోని కామర్స్ డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మూడేండ్ల డిగ్రీకోర్సు రెండవ సంవత్సర తరగతిలోచేరుటకు అర్హులు. 35 శాతం లేక అంతకు ఎక్కువ మార్కులతో కామర్స్ డిప్లొమా పరీక్షలో తప్పినవారు మూడేండ్ల డిగ్రీ కోర్సు ప్రథమ సంవత్సర తరగతిలో చేరుటకు అర్హులుకారు.

ఆహారం పాడుచేసే క్రిముల నిర్మూలన

పలు దేశాలకు యు. ఎస్. నెరపిన సహాయం

వాషింగ్‌టన్, జులై 17

క్రిముల నిర్మూలనకు ఆసియా, ఆఫ్రికా దేశాలకు అమెరికా నెరపుతున్న సహాయాన్ని గురించి అంతగా తెలియకపోయినప్పటికీ, ఇది అమెరికా విదేశ సహాయాలలో అత్యంత విజయవంతమయిన అంశం అని నేడు వ్యవసాయ శాఖ ప్రకటించింది.

1951 - 57 సంవత్సరాలమధ్యఅట్టి సహాయానికి సంబంధించిన ఒకనివేదిక సారాంశాన్ని ప్రకటిస్తూ, 65 వివిధ రకాల క్రిములు 37 రకాల పంటలను నాశనంచేస్తున్నఫలితంగా సంభవిస్తున్న ఆకలి, చెడిపోయిన ఆహారం, పేదరికాలను ఎదుర్కొనటంలో ఆసియా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలో 1, దేశాలు ఈ కార్యక్రమం ద్వారా విజయవంతమైనకృషి జరిపినవని వ్యవసాయశాఖ పేర్కొన్నది.

క్రిముల నిరోధక కార్యక్రమంలో అంతర్జాతీయ సహకారాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ, ఆ నివేదికలో ఇట్లా పేర్కొనబడింది:

"ఈ కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్న దేశాల మధ్య అంతర్జాతీయ సహకారం అద్భుతంగా అభివృద్ధి చెందింది. ఒక దేశం నుంచి మరొక దేశానికి వెళ్ళుతుండే మిడుతల దండుల నిర్మూలనానికి వలసిన పరికరాలు, సాధన సామగ్రి, సాంకేతిక నిపుణులు ఒక దేశంనుంచి మరొక దేశానికిబదిలీ చేయటం జరిగింది.

"ఎల్లలను అధిగమించి ఎక్కడికి బడితే అక్కడికి ఎగిరిపోగల రెక్కల క్రిములను సంహరించడానికికలిసికృషి చేయడం ద్వారా, పరస్పర సహాయం, సమాచార వినిమయం, చీడలను ఎదుర్కొడానికి ఆధునిక సాంకేతిక పరికరాల అభివృద్ధి యొక్క విలువను ఈ దేశాలునిరూపించినవి. అంతేకాకుండా అన్ని దేశాలలోనూ ఆత్మవిశ్వాసము, విజయం సాధించామనే సంతృప్తి ఈ కార్యక్రమంద్వారా లభించింది.

అమెరికా వ్యవసాయ శాఖ పరిశోధన సంస్థ తాలూకు తొమ్మిది మంది క్రిమి శాస్త్ర నిపుణులు, ఒకప్లాంట్ - క్వారన్‌టైన్ నిపుణుడు, ముగ్గురు విమాన చోదకులు ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్, ఇథియోపియా, ఇరాన్, ఇరాక్, లెబనాన్, లిబియా, పాకిస్తాన్, టునీసియా దేశాలలో పనిచేస్తున్నారు.

ఇంతకు ముందు భారత దేశం, ఈజిప్టు, జోర్డాన్, టర్కీలకు సహాయం జరిగింది.

గత ఏడు సంవత్సరాలలోనూ జరిగిన అమెరికా సహాయ కార్యక్రమం ఈ నివేదికలో ఇట్లా వివరించబడింది:

1) అమెరికా వ్యవసాయ శాఖ నిపుణులు, రమారమి 800 మంది మొక్కల - రక్షణ నిపుణులకు, క్రిమి సంహారక ఔషధాలను సురక్షితంగా వినియోగించటంలో ఇతర విధాలైన క్రిమి నిరోధక పద్ధతులలో 65 మంది మెకానిక్‌లకు శిక్షణ గరిపారు.

2) 30 మంది విదేశీయులు అమెరికాలో మొక్కల రక్షణ పద్ధతులలో శిక్షణ పొందారు.

3) విదేశాలలో 4,00,000 ఎకరాల మేర భూముల్లో అమలు జరుప బడిన పథకాల క్రింద అమెరికా వ్యవసాయ నిపుణులుపనిచేశారు. విదేశవ్యవసాయ నిపుణులు, వ్యవసాయదారులు పంట విధ్వంసక చీడలను ఏవిధంగా ఎదుర్కొన వలసిందీ, వివిధక్రిమిసంహారక ఔషధాలు ప్రయోగాలద్వారాబోధించారు.

రాష్ట్రప్రభుత్వాల ఋణాలవివరాలు

రిజర్వు బ్యాంక్ ప్రకటన

బొంబాయి, జులై 17

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించిన ఋణాల వివరాలివి: ఆంధ్రప్రదేశ్ ఋణం రు. 637, నాలుగుంబావు వడ్డీతో 1970 లో తిరిగి చెల్లించబడుతుంది. కేరళ రు. 410 లక్షలు, ఉత్తరప్రదేశ్ రు. 1072 లక్షలు, పశ్చిమ బెంగాల్ రు. 512 లక్షలు. వీటిని కూడ నాలుగుంబావు వడ్డీతో 1970 లో తిరిగి చెల్లించడం జరుగుతుంది. ఈ అంశాల్ని నేడు రిజర్వు బ్యాంక్ ఒకప్రకటనలో తెలియజేసింది.

విద్యా, వృత్తి విషయాలలో రాష్ట్రస్థాయిలో సలహా సంస్థ

హైద్రాబాద్, జులై 16

రాష్ట్రస్థాయిలో విద్యా, వృత్తి విషయాలపై మార్గదర్శకమయిన సలహాలు ఇచ్చేసంస్థ ప్రస్తుతం హైద్రాబాదులోని హిమాయత్ నగర్‌లో నెలకొల్ప బడి పనిచేస్తున్నది. ఈ విషయాలకు సంబంధించిన సమస్యలు గలవారు ఆఫీసు పనిచేయు రోజులలో ఉ- 11 నుండి సాయంత్రం 5 గంటలలోగా ఆ సంస్థలోనిసిబ్బంది వద్దనుండి స్వయంగా గానీ, లేక పోస్టు ద్వారా గానీ తగుసలహాలు పొందవచ్చును.

ఢిల్లీ,న్యూఢిల్లీలనుంచి రాజ్యసభకు ప్రతినిధులు

ఆగస్టు 17 వ తేదీన ఎన్నిక

న్యూఢిల్లీ, జులై 16

న్యూఢిల్లీ,ఢిల్లీ కాంటోన్మెంటులనుంచి పదిమంది సభ్యులను ఎన్నుకునేందుకు 1958 ఆగస్టు 17 వ తేదీన పోలింగు జరుగుతుంది ఢిల్లీ పురపాలక సంస్థ సభ్యులతో కలిసి వీరు రాజ్యసభకు ముగ్గురు ప్రతినిధులను ఎన్నుకుంటారు.

ఎలక్షను కమిషను యీఎన్నికలను నిర్వహిస్తోంది. అందుకు సంబంధించిన ప్రకటన జులై 23 వ తేదీన వెలువడుతుంది.

నామినేషన్ల దాఖలాకు గడువు 1958 జులై 30. నామినేషన్ల పరిశీలన 1958 ఆగస్టు 1. నామినేషన్ల ఉపసంహరణకు గడువు 1958 ఆగస్టు 8. పోలింగు జరిగే తేది 1958 ఆగస్టు 17.

.....

మధ్య ప్రాచ్య పరిస్థితిపై పాక్ ప్రభుత్వ సమాలోచన

కరాచి, జులై 17

ప్రస్తుతఅంతకారాలో జరుగుచున్న ముస్లిం రాజ్యాల అధిపతుల సమావేశ ఫలితాలపై పాకిస్తాన్ ప్రభుత్వం చేచేస్తున్నది. ప్రధాని మలిక్ ఫెరోజ్‌ఖాన్ నూన్ ఇక్కడి అక్టింగ్ బ్రిటిష్ హైకమీషనర్‌తో సంప్రదించాడు.

7 వ సంయుక్త వారము

వినోద ప్రొడక్షన్స్ వారి

* మహాదేవి *



తా॥ సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, ఎమ్. సి. రామచంద్రన్.

సిలెక్టు - బొల్లారమ్.

మరియు రాధాకృష్ణ రామాటాకీస్ మహబూబ్‌నగర్. కొత్తగూడెం.

తదుపరి మార్పు:- రీగల్ - హైద్రాబాద్.

Cima పూర్ణారిలీజ్.

ఖైదీ, ముజ్రిమ్ చిత్రనిర్మాతలు మరియొక చిత్రమును అందజేయుచున్నారు.

ఈగల్ ఫిలిమ్స్

"అజీ - బస్ - యుక్రియ"

తా॥ గీతాబాలి, సురేష్, కమల్‌మెహర, షమ్మి, గులాబ్ అండ్ జానీవాకర్ రణ్‌ధీర్, సుభాఖోటె (గెస్టార్టిస్టులు)

దర్శకత్వం: మహమ్మద్‌హుసేన్ సంగీతం: రోషన్

త్వరలో మీ అభిమాన థియేటరులలో ప్రారంభము

(Trupix) మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము

ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.

దీప్-ప్రదీప్ వారి

* పోలీస్ *

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, అన్వర్‌హుసేన్, దిల్‌ఖోస్లా నాదిర, ధుమాల్, ఓంప్రకాశ్, భగవాన్. (గెస్టారిస్టు)

ప్రభాత్ - హైద్రాబాద్.

అజంతా- సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix)

మానవుడు తోటిమానవునితో సమానత్వము చూపవలెనను లోకోక్తిని యీచిత్రములో చూడండి.

హృదయవిదారకమయిన, ఉజ్వల సాంఘికగాథ.

రూప్‌కళాపిక్చర్స్ సమర్పించు

* పర్వరిష్ *

తా॥ మాలాసిన్హా, రాజ్‌కపూర్, నజీర్‌హుసేన్, లలితాపావర్, కృష్ణకాంత్, మహమద్, షీలావాజ్ అండ్ రాధాకృష్ణ.

సంగీతం: దత్తారామ్

దర్శకత్వం: ఎస్. బెనర్జి

త్వరలో మీ అభిమాన థియేటరులయందు వచ్చుచున్నది.

(Trupix) మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

మనోహర్ టాకీస్- సికింద్రాబాద్.

నేడు 3-0 గం॥ నుండి ప్రారంభము.

సాటిలేని మహత్తర వినోద చిత్రము.

పంచోలీ వారి

ఫరిష్తా

తా॥ సొహరాబ్‌మోడి- అశోక్‌కుమార్ - మీనాకుమారి, మురాద్ - అనితాగుహ (గెస్టుఆర్టిస్టు)

దర్శకత్వం: రవీంద్రదేవ్. సంగీతం: ఒ. పి. నయ్యర్.

విజయవంతమైన 10 వ వారము

దిల్‌షాద్- హైద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-0, 6-15 మరియు 9-30 గం॥

బుకింగ్ కొరకు:

మెసర్స్ స్వస్తిక్ ట్రేడర్స్- 32 మొదటి మెయిన్‌రోడ్ గాంధినగర్, బెంగుళూరు. 9.

CIMA

నేడు 3-30 నుండి గొప్ప విడుదల.

ఇంపైన సంగీతము, మహత్తర సాహసకృత్యములతో నిండిన, మహోజ్వల చిత్రము

పీపుల్ పిక్చర్స్

* మిస్తుఫాన్ మెయిల్ *

తా॥ రూప్‌మాల, సమర్‌రామ్, హబీబ్, అజీమ్, రాజేంద్రకపూర్, డాగ్ మోతి.

సంగీతం: రాజన్

దర్శకత్వం: బి. జె. పాటిల్.

చిత్రా - సికింద్రాబాద్.

(Trupix)

భారతీయుల లోపాల్నేగాక మంచిని కూడ గ్రహించండి

విదేశ విద్యార్థులకు భారత ప్రధాని సలహా

న్యూఢిల్లీ, జులై 17

భారతదేశపు నాగరికత, సంస్కృతి అతి ప్రాచీనమైనవనీ, ప్రతి దేశానికీ కొన్ని కొన్ని ప్రత్యేకతలు ఉంటూ ఉంటాయనీ, కొన్ని లోపాలూ, కొన్ని సుగుణాలూ ఉండవచ్చుననీ భారతీయులకుగల లోపాలు ఇతరులు తెలుసుకున్నంతగా భారతీయులు తెలుసుకోలేరని భారత దేశీయులలో లోపాలనేగాక, వారి సుగుణ సంపదను గురించికూడా గ్రహించవలసి ఉందనీ భారత ప్రధాని, శ్రీ జవహర్ లాల్ నెహ్రూ నిన్న ఇక్కడ 30 మందిగల విదేశ విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ అన్నారు.

భారత సాంస్కృతిక సంబంధాల సంస్థ ఏర్పాటు చేసిన శిక్షణ సప్తాహానికి యీ ముప్పైమంది విదేశ విద్యార్థులు హాజరవుతున్నారు.

కాండ్లాలో కొత్త ఎగుమతి దిగుమతి కార్యాలయం

న్యూఢిల్లీ, జులై 17

కాండ్లాలో ఎగుమతుల దిగుమతుల సహాయ కంట్రోలరువర్యవేతన క్రింద ఇండియా ప్రభుత్వం ఒక వాణిజ్య కంట్రోలు కార్యాలయాన్ని ప్రారంభించడానికి నిశ్చయించింది ఈ ఆఫీసు జులై 16 నుంచి పనిచేయడం ప్రారంభిస్తుంది. కచ్చి జిల్లాలో ఉండే కంపెనీలు మొదలైనవి జులై 16 నుంచి దిగుమతి లైసెన్సుల నిమిత్తం ఎగుమతుల దిగుమతుల అసిస్టెంటు కంట్రోలరు (కాండ్లా)కు దరఖాస్తులు పెట్టుకోవాలి.

జులై 16 నుంచి కాండ్లా మొదలైన రేవులనుండి వస్తువులను ఎగుమతి చేయడానికి లైసెన్సులు పొందగోరేవారు ఎగుమతుల దిగుమతుల అసిస్టెంటు కంట్రోలరు కాండ్లాకు దరఖాస్తులు పెట్టుకోవాలి.

వచ్చేఏడువరంగల్‌లో ఇంజనీరింగ్ కాలేజి

స్థానిక ప్రజలు ధనసేకరణలో శ్రద్ధచూపితే వైద్యకళాశాల కూడా నెలకొల్పబడునని ముఖ్యమంత్రి

నిజామాబాద్‌లో పోలిటెక్నిక్ స్థాపనకు కృషి

హైద్రాబాద్, జులై 17

కేంద్ర ప్రభుత్వం దక్షిణదేశంలో నెలకొల్పే ఇంజనీరింగ్ కళాశాల వరంగల్ లో ఏర్పాటుచేయబడుతుందనీ, అది వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభించబడుతుందనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడు విలేఖరులగోష్ఠిలో ప్రకటించారు.

వరంగల్‌లో వచ్చే సంవత్సరము వైద్యకళాశాల కూడా ఏర్పాటుచేయవచ్చుననీ అయితే దానికి అవసరమైన డబ్బును సమకూర్చడంలో స్థానిక ప్రజలు చూపే శ్రద్ధపైనే అది ఆధారపడి ఉంటుందనీముఖ్యమంత్రిఅన్నారు. ప్రభుత్వమే ఈ బాధ్యతను స్వీకరించలేదనీ, ప్రజలుకూడా తగినంతశ్రద్ధ వహించడంఅత్యవసరమఅనీయనన్నారు

కాకినాడలో వైద్యకళాశాల సెప్టెంబర్ నుండి ప్రారంభించబడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. అప్పటికి రు 5 లక్షలు, ఆతరువాత మరో రు 10 లక్షలు సేకరించడానికి స్థానిక నిధులు పూనుకొన్నారు. కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆ వైద్యకళాశాలకు చేర్చబడుతుంది ఆ ఆసుపత్రి అప్‌గ్రేడ్ చేయబడుతుంది

తిరుపతిలోస్థాపించబడే ఇంజనీరింగ్ కళాశాల ఖర్చులో సగాన్ని భరించడానికి తిరుపతి దేవస్థానం వాగ్దానం చేసిందని ఆయనన్నారు.

ప్రొద్దుటూరు, నిజామాబాద్‌లలో పోలీ టెక్నిక్‌లను నెలకొల్పడానికి ప్రభుత్వం పూనుకొంటుందని ఆయన న్నారు.

తెలంగాణ ప్రజల్ని ఎదుర్కొనే సమస్యలు

జూలై 27 వ తేదీన జరిగే సమావేశంలో పరిశీలన

హైద్రాబాద్, జూలై 17

తెలంగాణ మహాసభ దేశిగేట్ల సమావేశం జూలై 27 వ తేదీ ఉదయం 8 గంటలకు కాచిగూడలోని మహాసభ కార్యాలయంలో జరుగుతుంది. తెలంగాణ ప్రజల్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిశీలించి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొంటుంది.

ఎగువ సభకు ఎన్నికైన హైద్రాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ భోజ్‌రెడ్డి గౌరవార్థం జూలై 19 వ తేదీరాత్రి 8 గంటలకు మహాసభ కార్యాలయంలో "అతిథుల కమిటీ" విందు చేస్తుంది.

మెదడు వాపు జబ్బుకు పాట్నాలో మరో యిద్దరి మృతి

పాట్నా, జూలై 17

నిన్న పాట్నా పిల్లల ఆసుపత్రిలో మెదడు వాపు జబ్బువలన చనిపోయినవారి సంఖ్య 30.

పాట్నాలోని ప్రయివేట్ డాక్టర్లు కూడ చాలమంది వ్యాధిగ్రస్థులకు చికిత్స చేస్తున్నారు. అయితే సంఖ్యా వివరాలు తెలియడం లేదు.

మూడు ముస్లింరాజ్యాల అధిపతుల సమావేశము

ఇస్తాంబుల్, జులై 17

బగ్దాద్ ఒప్పందపు మూడు ముస్లిం రాజ్యాల అధిపతులు, షా హార్క పహల్వీ ఇరాన్, ప్రసిడెంట్ ఇస్కిందర్ మిర్జా పాకిస్థాన్, ప్రసిడెంట్ ఎలాల్ బాయర్ టర్కీ గత రాత్రి ప్రత్యేక సమావేశాన్ని జరిపారు. వీరి సమావేశానికి టర్కీలోని బ్రిటిష్‌అమెరికన్ రాయబారులు హాజరైనారు.

సహకారపద్ధతిపై కల్లుగీత పరిశ్రమ

మంత్రి శ్రీ కళావెంకటరావుకు విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 17

వరంగల్ గీత సహకార సంఘ సభ్యులు మొన్న ఒక మెమోరాండం ఆబ్కారీ మంత్రి శ్రీ కళా వెంకట్రావు గారికి సమర్పించినారు

వరంగల్ గ్రూపు గ్రామాలను విడివిడిగా విభజించి హరాజీ పద్ధతి లేకుండ సహకార సంఘముల ద్వారా ఒక్కొక్క గ్రామం స్థానిక కల్లు గీసుకొనువారికి యివ్వవలయుననియు, ప్రస్తుతమున్న గ్రూపు 40 దుకాణములతో 67 వేల లైటకు యున్నందున, ప్రతిదినం వేల సంఖ్యలో రూపాయల కల్లమ్మకంవలన యీ సహకారసంఘ అధ్యక్షుడు ప్రభుత్వమునకీయవలసిన ఆబ్కారి బకాయ దిగ్రొక్క వేల రూపాయలు దుర్వినియోగమొనరించినందున, ప్రభుత్వంనష్టపడవలసి వచ్చినదనియు, అందుచే పెద్ద గ్రూపులవలన యిటువంటి అవినీతికరమైన పనులు సాధ్యమగుటయే గాక, ముస్తాజర్లకు బదులు, యీ ప్రెసిడెంటులే ముస్తాజర్ల వలె తయారైనందున, ప్రభుత్వము సరియైన అజమాయిషీ చేయనందున, ప్రతి గ్రామమునకొక సహకారసంఘమున్నచో ప్రభుత్వ, పారిశ్రామికుల మధ్య యితరులుండు అవకాశముండదనియు, జిల్లా అధ్యక్షులు శ్రీ కాశీనాథం, తాలూకా కార్యదర్శి శ్రీ మడివల్లి కొమరెల్లి గార్లు నుడివిరి.

మంత్రి శ్రీ కళావెంకట్రావుగారు బహు శ్రద్ధగా విని తగు చర్య గైకొంటానని హామీ యిచ్చారు.

అమెరికా వైఖరికి సోషలిస్టుల విమర్శ

ఇరాక్ రిపబ్లిక్‌ను ఇండియా వెంటనే గుర్తించాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 17

భారత సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి వాసుదేవ్‌సింగ్ నేడొక ప్రకటనలో లెబనాన్ భూభాగంలో అమెరికా సైన్యం దిగడం దురాక్రమణచర్య క్రిందికి వస్తుందనీ, అదిఐక్య రాజ్యసమితి అధికారాన్ని ధిక్కరించడమే కాగలదనీ పేర్కొన్నాడు.

అరబ్ దేశాల జాతీయ ఉద్యమాలకు అన్నివిధాలా భారత ప్రభుత్వం సహాయం చేయాలని ఆతడన్నాడు.

ఇరాకు రిపబ్లికును భారత ప్రభుత్వము వెంటనే గుర్తించాలని ఆతడు కోరాడు.

లెబనాన్ తదితర పశ్చిమ ఆసియా దేశాలలో అమెరికా జోక్యాన్ని నిరసిస్తూ సభలు, ప్రదర్శనలు జరపాలని కేంద్ర కార్యాలయం పార్టీ యూనిట్లన్నిటినీ కోరిందన్నాడు.

పార్లమెంటు తాలూకు అధికార భాషా విచారణ సంఘం

న్యూఢిల్లీ, జులై 17

పార్లమెంటు తాలూకు అధికార భాషా విచారణ సంఘం మొన్న యిక్కడ సమావేశమై అధికార భాషా కమిషను సిఫార్సులపై పరిశీలన కొనసాగించింది. శ్రీ గోవింద వల్లభ పంత్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

పార్లమెంటు తాలూకు అధికార భాషా పావిచారణ సంఘం రేపు పునస్సమావేశమవుతుంది.

నిర్వాసులకు సగము రూపంలో నష్టపరిహారం

న్యూఢిల్లీ, జులై 17

తమకు రావలసిన నష్టపరిహార విషయమై తమ లైయిములను ధృవపరచుకున్న నిర్వాసులకు 1955 సంవత్సరపు నిర్వాసుల (నష్టపరిహారం, పునరావాస కల్పన) నిబంధనల మేరకు సాధారణంగా భూమి రూపంలో నష్టపరిహారం చెల్లించబడేది.

అయితే, వారిలో కొన్ని తరగతుల విషయంలో అంటే విధవలూ, మైనర్లూ, వయోవృద్ధులూ వికలాంగులూ, అంధులూ-లాంటి తరగతులవారికి రూపంలో నష్టపరిహారం చెల్లించబడుతుంది.

పంచదార విడుదల

1957-58 వమహసూలులో ఉత్పత్తి అయిన పంచదారనుండి ఇండియా ప్రభుత్వం 1.7 లక్షల టన్నుల పంచదారను స్వేచ్ఛా విక్రయం నిమిత్తం విడుదల చేసినట్లు ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

మఖ్తల్ తాలూకా పంచాయతీల అసోసియేషన్

మరికల్, జులై 17

మఖ్తల్ తాలూకా తహసీలు కార్యాలయములో శ్రీ డిప్యూటీ కలక్టరుగారి అధ్యక్షతన తాలూకాగ్రామ పంచాయతీల అధ్యక్షులు సమావేశమై ఈదిగువనుదాహరించబడిన తాలూకా పంచాయతీల అసోసియేషన్ ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ కె.కోరిందాచారిమరికల్, ఉపాధ్యక్షులు, శ్రీ కిషన్‌రావు జక్లేరు కార్యదర్శులు శ్రీ భీంరెడ్డి పులిమామిడి, శ్రీ సోమశేఖరరావు కున్సి, కోశాధికారి: శ్రీ సూగళ్ళ గుడెబల్లూరు, సభ్యులు శ్రీ బాల్‌రెడ్డి కొండాపురం, శ్రీ సంజీరెడ్డి గోటూరు, శ్రీ కె. లక్ష్మయ్య కిష్టాపురం, శ్రీ హన్మిరెడ్డి జట్రము, శ్రీ శివారెడ్డి కొల్లంపల్లి, శ్రీ శాయిరెడ్డి కర్ని, శ్రీడివిజన్ పంచాయతీ ఇనస్పెక్టరుగారుపంచాయతీలసమాఖ్య కార్యవర్గము యొక్క బాధ్యతలు నిబంధనలు క్లుప్తముగా వివరించిన తరువాత శ్రీ డిప్యూటీ కలక్టరుగారు తమ ఉపన్యాసములో యికముందు పంచాయతీలకు ఎక్కువ బాధ్యతలు వహించుటకు ప్రభుత్వముచే అధికారం కేంద్రీకరణచేయబడుచున్నది పంచాయతీలు ఏలాంటి పార్టీ విభేదాలలో జోక్యము తీసుకొనక యిట్టి అసోసియేషన్‌ను ముందు విజయవంతముగా నడుపగలరనికోరుతూ కమిటీతో సహకరించగలందులకై హామీనిచ్చిరి తదుపరి ఎన్నుకోబడిన తాలూకా పంచాయతీ అధ్యక్షులు శ్రీకోరిందాచారిగారు సభ్యులకు కృతజ్ఞత తెలుపుతు తమవిధులమ శక్త్యనుసారము నెరవేర్చగలమని హామీ నిచ్చిరి. అనంతరం శ్రీ చిట్టెం నర్సిరెడ్డి గారు మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీ అసోసియేషను అధ్యక్షులు నూతన కార్యవర్గమును అభినందించుచు, పంచాయతీల విధులు, వాటి ప్రాముఖ్యమునుగూర్చి ఉపన్యసించిరి. తదుపరి సభ ముగిసినది.

మెదడువాపు జబ్బుపై నేటి రాత్రి 7-30 గంటలకు సుల్తాన్ బజార్‌లోని ఐ-ఎం-ఏ హాలులో గోష్ఠి జరుగుతుంది. ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డా॥ సి. ఆర్. నాయుడు, వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎన్. రావు, డా॥ హరిశ్చంద్రి ప్రసంగిస్తారు.

కంద్వాడలో వనమహోత్సవం

కంద్వాడ, జులై 17

కంద్వాడ ప్రాథమిక పాఠశాలలో వనమహోత్సవ సందర్భమున ఉపాధ్యాయ బృందముమరియు విద్యాసమితి, పంచాయత్ కమిటీ సభ్యులయుక్తముగ ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన సమావేశము ఏర్పాటు చేయబడినది. శ్రీ ఎస్. బుచ్చప్ప ప్ర॥ ఉ॥ల గారు వనమహోత్సవ ఉద్దేశమును లాభములను వివరించిరి. పిమ్మట పంచాయత్ కమిటీ అధ్యక్షులవారు ప్ర॥ఉ॥ లవారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన పిదప శ్రీసచానందస్వామి స॥అ॥లగారి ఆధ్వర్యమున విద్యార్థులు నూతనముగ నిర్మించిన పాఠశాలముందు, ప్రక్కల మొక్కలు నాటబడినవి.

రమ్యమైన 2 వ వారము
నగరములో ఉత్తమ ఆకర్షణీయ చిత్రము
ఫిలిమిస్థాన్‌వారి
* తుమ్‌సాసహీదేఖో *
తా॥ పమ్మికపూర్, అమిత, ప్రాణ్, బి. ఎమ్. వ్యాస్
సంగీతం: ఓ. పి. నయ్యర్
నేడు 3 ఆటలు: 3-30; 6-30; 9-30 గం॥
మినర్వా - సికింద్రాబాదు.
(Cima) ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

4 వ సంయుక్త వారము

తారాగణం: అంజలీదేవి, జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, గిరిజ, రాగిణి, ఎన్. టి. రామారావు, ఆర్. నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రాజనాల.

దీపక్ & రాజేశ్వర్
హైద్రాబాదు. సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు: 2-15, 5-45, 9-30 గం॥ నేడు 3 ఆటలు. 2 30, 6-0, 9-30 గం॥
మరియు రామా టాకీస్ (చౌదరి)- వరంగల్.
(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

నాగార్జునసాగర్ (డామ్) ప్రాజెక్టు
టెండరునోటీసు నెం. 2/SP/58-59

ఆఫీసు స్టేషనరీ సప్లయిచేయుటకుగాను 31-7-1958 తేది సా॥ 5గం॥ వరకు అందునట్లు ఛీఫ్ ఇంజనీర్, నాగార్జున సాగర్ డామ్ పి. ఒ. విజయపురి నార్త్, నల్గొండ జిల్లావారు సీల్డు టెండర్లు కోరుచున్నారు. టెండరు షెడ్యూళ్లు అసిస్టెంట్ ఇంజనీర్ స్టోర్స్ డివిజన్, నాగార్జునసాగర్ డామ్ బరక్‌పూర్, హైద్రాబాద్ లేక ఛీఫ్ ఇంజనీర్ నాగార్జునసాగర్ డామ్ వారినుండి రు. 5-10 (సేల్సుటాక్స్‌తోసహా) చెల్లించి పొందవచ్చును రు. 500/- డిపాజిట్‌గా చెల్లించవలెను.

నోటీసు

1952 లో గౌలిపురాలోసిటీఇంప్రూవ్ మెంటుబోర్డువారిచేనిర్మింపబడిన గూడెంకు ఒంటిగది ఇండ్లనెలసరిఅద్దెరు 5.16 నపైసల నుండి 1958 జూన్ 5వతేదినుండి రు. 3.97 నపైసలకుతగ్గించబడింది. ప్రస్తుతం గౌలిపూరాలో ఖాళీగాఉన్న 20 ఒంటిగది ఇండ్లు కేటాయింపు చేయబడగలవు.

సి.ఐ.టి. నిబంధనలక్రింద డి తరగతి ఇండ్లకేటాయింపు పొందుటకు అర్హులయిన వ్యక్తులు సదరుయిండ్లకొరకు నిర్ణీత ఫారములో దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తుఫారము వెల ఒక్కొక్కటి నాలుగు అణాలు. ఇవి కార్యాలయములో లభించగలవు.

కేటాయింపు జరిగిన తేదీ లగాయతు వారంరోజులలోగా ఇండ్లు కేటాయించబడిన వ్యక్తులు ఈదిగువ షరతులను అనుసరించవలెను.

1. రూపాయి స్టాంపుపై అద్దె ఖరారునామా వ్రాయుట.
2. ఒకనెల అద్దె అడ్వాన్సుగాను, మూడునెలల అద్దె డిపాజిటుగాను చెల్లించుట.
3. ఒక ప్రభుత్వోద్యోగి నుండి షూరిటీ ఇప్పించుట.

సూపరింటెండింగ్ ఇంజనీరు తరఫున
సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు

నేడే 2-45 గం॥ కు మహోజ్వలమైన విడుదల

కార్మికుల కష్టాలను తెలుసుకొనుటకు తన స్వంత ఫ్యాక్టరీలో కార్మికునిగా పని చేసిన "యజమాని" కథ ...

శ్రవణానందమగు సంగీతము, కన్నులకింపగు నృత్యములతోనిండి కార్మికుల సమస్యను తీర్చి దిద్దిన గొప్ప తెలుగు చిత్రము.

కుటుంబములకు ఉత్తమ ఆకర్షణీయ చిత్రము.

తారాగణం:-
* జగ్గయ్య
* జానకి
* ఆర్. నాగేశ్వరరావు
* గిరిజ
* హేమలత
* వె. వి. రావు.

(CIMA)



దర్శకత్వం: కృష్ణారావు
సంగీతం: మహాదేవన్.

ఒకే పర్యాయము:
సాగర్ & అలంకార్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 2-45, 6-15 మరియు 9 30 గం॥

రాజశ్రీ పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A.P)